# సింగరేణీయుల సమాచారం

● ఒకే కుటుంబం ● ఒకే లక్ష్యం ● ఒకే గమ్యం... ● ఇదే సింగరేణి స్ఫూర్తి

## పురోగమన పథంలో మరో మైలురాయి



చైర్మన్ లేఖ

# శభాష్



## ప్రియమైన సింగరేణీయులకు...

2007-08 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం 405 లక్షల మిలియన్ టన్నులు దాటి 406 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన సోదర సింగరేణీయులందరికీ అభినందనలు. ఈ క్రమంలో ఉత్పత్తి సాధనలో మనం 8 శాతం ప్రగతిని సాధించడం ఒక విశేషం.

ఈ లక్ష్యాల సాధనకు గల మూలకారణం... ఉన్న వనరులను, యంత్రాలను, సామర్థ్యం మేరకు మనం వినియోగించుకోవడమేనన్నది మీ అందరూ గుర్తించే ఉంటారు.

ఈ విజయం మన సంస్థ పురోగమన పథంలో ఒక మైలురాయిలాంటిది.

ఇదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరం 2008-09కి 435.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాలని నిర్దేశించుకోవడం జరిగింది. దేశంలో పెరుగుతున్న విద్యుత్ మరియు పారిశ్రామిక అవసరాల దృష్ట్యా ఈ పంచవర్ష ప్రణాళికాంతానికి అంటే 2011-12 సం॥కు 500 లక్షల టన్నుల మైలురాయిని దాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అందుకే మన గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు నిల్వలను సమర్థంగా తక్కువ ఖర్చుతో వెలికి తీయడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, పద్ధతుల్ని కూడా మనం స్వాగతిస్తున్నాం. ఈ ఏడాది జి.డి.కె.-11ఎ ఇంక్లైన్‌లో కంటిన్యుయస్ మైనర్‌ను, సింగరేణిలో తొలిసారిగా జి.డి.కె.-5 గనిలో డీజిల్‌తో నడిచే ఎల్.హెచ్.డి.లను ప్రవేశపెడుతున్నాం. అలాగే ఇల్లందు ఏరియాలో కోయగూడెం ఓపెన్‌కాస్ట్ 2 నుంచి, భూపాలపల్లి ఏరియాలోని కె.టి.కె. ఓపెన్‌కాస్ట్ నుంచి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తున్నాం.

ఇంధన, విద్యుత్ పొదుపు పాటిస్తూ, రక్షణ, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ మనం ఇలాగే ముందుకు పోదాం. దేశబొగ్గు రంగ పరిశ్రమలో సింగరేణి పేరును అగ్రభాగాన నిలిపేందుకు సమిష్టిగా శ్రమిద్దాం.

**జై సింగరేణి, జై హింద్**

ఇట్లు


**శ్రీ ఎస్. నర్సింగ్‌రావు,** I.A.S.
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్**

| | | |
|---|---|---|
| 2007-08లో నిర్దేశించుకొన్న లక్ష్యం | : | 405 లక్షల టన్నులు |
| సాధించినది | : | 406.03 లక్షల టన్నులు |


| | | |
|---|---|---|
| 2006-07లో సాధించినది | : | 377.07 |
| 2007-08లో సాధించిన వృద్ధి | : | 8% |

భూగర్భగనులో మెషిన్ మైనింగ్ ద్వారా 62 శాతం హాండ్ సెక్షన్ ద్వారా 38 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయాన్ని టన్నుకు 150 రూపాయలు తగ్గించుకోవడం జరిగింది. దీనితో ఈ గనుల్లో కొంతవరకు నష్టాలు తగ్గాయి. ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే 2007-08 సం॥లో ఒక జి.డి.కె.-10ఎ మినహా మిగిలిన అన్ని భూగర్భగనులు నష్టాల నుంచి బయటపడలేకపోయాయి.

### ఏ టెక్నాలజీ ద్వారా ఎంతెంత ఉత్పత్తి?




### మన బొగ్గు ఎవరెవరికి ఎంతెంత ఇచ్చాం?



# సింగరేణీయుల సమాచారం

సంచిక : 2/2008 సంపుటి : 44


## లో.ప.లి.పే.జీ.ల్లో


**ఆశావహ దృక్పథము ప్రగతిపథ జీవనానికి నాంది** 2
మన సింగరేణి సంస్థ కార్మికులకు, వారి కుటుంబీకులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై మన డైరెక్టర్ పా శ్రీ ఎల్. శశిధర్ ఐ.ఏ.ఎస్. గారి ఇంటర్వ్యూ.

**ప్రమాదాలను శూన్యం చేయడమే మన లక్ష్యం** 4
35వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం విశేషాలు, కొత్త డైరెక్టర్ (ఇ అండ్ యం)గా శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు. బయోడీజిల్ - దాని ఉపయోగాలు

**పంచ్ ఎంట్రీలతో బహుముఖ ప్రయోజనం** 5
రామగుండం ఓ.సీ.పి.-2 నుంచి అడ్రియాల గనిలోనికి వేస్తున్న 'పంచ్ ఎంట్రీ' కొత్త మైనింగ్ విధానంపై స్పెషల్ స్టోరీ

**బెడ్‌సైడ్ నర్సింగ్ అసిస్టెంట్ కోర్సు చేసిన వారికి వెంటనే ఉపాధి** 6
కొత్తగూడెంలో పై కోర్సు పూర్తి చేసిన యువతులు 25 మందికి హైదరాబాద్‌లోని ఇమేజ్ హాస్పిటల్‌లో వెంటనే ఉపాధి అవకాశం లభించిన స్ఫూర్తిదాయక విజయంపై స్పెషల్ స్టోరీ.

**సేవ పథంలో ...** 7
సింగరేణి సేవ సమితి ద్వారా కంపెనీ వ్యాప్తంగా చేపట్టిన కొన్ని కార్యక్రమాలపై వార్తా చిత్రాలు

**లక్ష్య సాధనలో మన ఏరియాలు - అత్యుత్తమ కార్మికులు** 8
2007-08లో లక్ష్య సాధనలో మన ఏరియాలు - సింగరేణి వ్యాప్తంగా తమ అత్యుత్తమ పనితీరుతో అత్యధిక ఇన్‌సెంటివ్‌లు పొందిన కార్మికులు

**ఓ.సి.గనులకు ఆదర్శం ఖైరిగూర ఓ.సి.** 9
సింగరేణిలో అత్యధికంగా 171 శాతం ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన ఖైరిగూర ఓ.సి.పై వార్త

**సెంటర్ స్ప్రెడ్** 10 11
భూగర్భగనులలో మేటి కె.కె.-1 ఇంక్లైన్, ఆదర్శానికి మరోపేరు ఎస్.ఆర్.-3ఎ గని మరియు ఇతర గనులు కార్మికుల వివరాలతో ఫోటో ఫీచర్

**అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ఫోటో ఫీచర్, వార్త** 12 13
సింగరేణి వ్యాప్తంగా ఉత్సాహపూరితంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలపై ఫోటో ఫీచర్ మరియు ప్రత్యేక వార్త.

**సింగరేణి క్రీడ రంగం** 15
సింగరేణి వ్యాప్తంగా గత ఏడాదిలో చేపట్టిన క్రీడాపోటీలు - విజేతలు

**ఈ రోడ్డు ప్రమాదాలు నివారించలేమా?** 16
సింగరేణి ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై విశ్లేషణాత్మక వార్త

**నిమ్స్‌కు ఆరోగ్యమిత్ర వాహనం బహూకరణ 3వ కవర్ పేజీ**
మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలకోసం సింగరేణి సంస్థ నిమ్స్‌కు మెడికల్ యూనిట్ వాహన బహూకరణపై ప్రత్యేక వార్త.

ఇంకా భూభ్రమణం (18) మణుగూరులో మెగా మెడికల్ క్యాంప్ (20) సూపర్ స్పెషాలిటీ వైద్యం (20)


## ఒక్క మాట...

### ఆచరించి చూపితేనే అసలు ప్రయోజనం

"సమాజంలో నువు ఏ మార్పు కావాలని
కోరుకొంటావో దాన్ని ముందు నువు ఆచరించి చూపు"
- మహాత్మ గాంధీ

**అందరికీ అన్నీ తెలుసు.....**

రక్షణ, ఉత్పత్తి వ్యయం, పొదుపు, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకొనే జాగ్రత్తల గురించి..... ఇలా అన్ని విషయాల్లోనూ మంచీ, చెడూ మనందరికీ తెలుసు. కానీ తెలిసిన విషయాలను మనం ఎంత వరకు ఆచరించి చూపుతున్నామన్నదే ప్రశ్న.

పిల్లలకూ, తోటివారికీ అనేక జాగ్రత్తలు చెప్పే మనం, మనవరకు వచ్చేసరికి వాటిని ఎంతవరకు పాటిస్తున్నాం ?

మనం పాటించనప్పుడు, మన సహ ఉద్యోగి కానీ, కుటుంబీకులు కాని ఎలా పాటిస్తారు? అందుకే మహాత్మగాంధీ ఏమంటారంటే లోకంలో నీవు ఏమార్పు రావాలని కోరుకుంటావో అది ముందునువ్వు ఆచరించి చూపు అని. అలా అందరూ చేయగల్గితే మనంకోరుకునే మార్పులు, ఫలితాలు తప్పక లభిస్తాయి.

అది ఉత్పత్తి, రక్షణ, శిక్షణ, క్రమశిక్షణ, మంచి అలవాట్లు, పొదుపు, రోడ్డు నియమాలు, ఆరోగ్య సూత్రాలు ఇలా ఏవైనా సరే.....ముందు మనం ఆచరించాలి, తరువాత ఇతరులకు చెప్పాలి.

చంద్రశేఖర్

**ఎస్. చంద్రశేఖర్,** సి.పి.ఆర్.ఓ.
ఎడిటర్-ఇన్-చీఫ్


ఎడిటర్-ఇన్-చీఫ్ **ఎస్. చంద్రశేఖర్,** Chief Public Relations Officer
ఎడిటర్ **గణాశంకర్ పూజారి,** Communication Co-ordinating Officer
అసోసియేట్ ఎడిటర్స్ డి.వి. సుబ్బారావు, Public Relations Assistant
శ్రీమతి జె. సావిత్రి, Spl. Gr. Clerk
Ph: 040-23316171, 23300132

ఈ పత్రికను మన వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చు : **www.scclmines.com**
ఈ పత్రికపై మీ అభిప్రాయాలను మాకు మెయిల్ చేయండి : **E-mail: sccl.samacharam@scclmines.com**

సంక్షేమ పథం

# అశావహ దృక్పథము ప్రగతిపథ జీవనానికి నాంది


శ్రీ ఎల్. శశిధర్, ఐ.ఎ.ఎస్. డైరెక్టర్ (పా)




**"సింగరేణి సంస్థ మరే ఇతర ప్రభుత్వ సంస్థలకు తీసిపోని విధంగా ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోంది. గృహ వసతి, వైద్యం, విద్య, మొదలైన అనేక విషయాల్లో కంపెనీ ఖర్చుకు ఏ మాత్రం వెరవకుండా కార్యక్రమాలను అమలు జరుపుతోంది. అయితే కార్మికులు వారి కుటుంబీకులు వీటిని సద్వినియోగం చేసుకోవడంతోపాటు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి. కుటుంబ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అన్నింటికన్నా ముందు మన ఆలోచనా విధానాల్లో మార్పు రావాలి. అశావహ దృక్పథము ప్రగతిపథ జీవనానికి నాంది అని గుర్తించాలి" అంటున్నారు శ్రీ లింగంపల్లి శశిధర్, ఐ.ఎ.ఎస్. డైరెక్టర్ (పి.ఏ.డబ్ల్యు)**

**ప్ర. 2007-08 సం॥లో సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి వివరించండి. గత ఏడాది సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశాం?**

❑ సింగరేణి సంస్థ తమ కార్మికులు, వారి పిల్లల కుటుంబీకుల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దాదాపు ఏ ఇతర ప్రభుత్వ సంస్థల్లోనూ లేవంటే అతిశయోక్తి కాకపోవచ్చు. గత ఏడాది సంక్షేమంపై మనం వెచ్చించిన మొత్తం రూ. 328 కోట్లు. అంటే సగటున ప్రతి కార్మికకుటుంబంపై 43,386 రూపాయలు ఖర్చు చేశామన్నమాట. గత కొన్నేళ్ళ కాలంగా సంక్షేమం పై మనం వెచ్చిస్తున్న సొమ్ము, తలసరిన ఒక్కొక్క ఉద్యోగిపై వెచ్చిస్తున్న మొత్తం ఈ క్రింది విధంగా ఉంది.

| క్ర సం. | సంవత్సరం | బడ్జెట్ (కోట్ల రూ.) | ఒక్కొక్క కార్మికునిపై తలసరి ఖర్చు (రూపాయలలో) |
|---|---|---|---|
| 1. | 2003-04 | 317 | 33,849 |
| 2. | 2004-05 | 376 | 40,925 |
| 3. | 2005-06 | 468 | 54,403* |
| 4. | 2006-07 | 358 | 43,583 |
| 5. | 2007-08 | 328 | 43,386 |

*క్వార్టర్లకు ఈ ఏడాది భారీ ఎత్తున రిపేర్లు చేయించడం జరిగింది.

కార్మికుల వైద్యం, పిల్లల విద్య, కాలనీల నిర్వహణ, సేవాసమితి కార్యక్రమాలు మొదలైనవి వీటిలో ఉన్నాయి.

**ప్ర. సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న మహిళా అక్షరాస్యతా కార్యక్రమం గురించి వివరించండి?**

❑ సింగరేణిలో మహిళా అక్షరోద్యమం ఉధృతంగా సాగుతోంది. మొదటి దశలో కార్మికులందర్నీ అక్షరాస్యుల్ని చేసిన యాజమాన్యం ఇప్పుడు మహిళా అక్షరాస్యతపై దృష్టి నిలిపింది. మొత్తం 10 ఏరియాలలో కలిపి 41,367 మంది మహిళలను చదువులేని వారిగా గుర్తించడం జరిగింది. వీరిలో ఇప్పటి వరకూ 22,667 మందిని అక్షరాస్యుల్ని చేశాం. 2008-09లో 5,967 మందిని అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మిగిలిన వారిని కూడా 2010-11లోపు ఏడాదికి 5 వేల మందిని చొప్పున అక్షరాస్యుల్ని చేయాలని నిర్ణయించాం. గృహిణులు చదువుకున్నవారు, తెలివిగల వారైతే వారి కుటుంబం, పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తారు. చదువుకున్న భార్య, భర్తకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తుంది. కనుక ఆ కార్మికుడు కంపెనీ కోసం తగిన విధంగా కృషి చేస్తూ సంస్థ పురోగతికి సహకరించగలుగుతాడు. మహిళలను అక్షరాస్యుల్ని చేయడానికి మనం ఇప్పటి వరకు 1 కోటి 21 వేల రూపాయలు వెచ్చించడం జరిగింది.

**ప్ర. ఈ ఏడాది కార్మికుల పిల్లలకు ఇతర కళాశాలల్లో చదవడానికి ప్రోత్సాహకాలు పెంచుతున్నారా?**

❑ సింగరేణి సంస్థ కార్మికుల పిల్లల్ని చదువులో ప్రోత్సహించడానికి గత 10 ఏళ్ళుగా ప్రోత్సాహకాలను, స్కాలర్‌షిప్పులను అందిస్తోంది. ఇప్పటి వరకూ 233 మందికి స్కాలర్‌షిప్పులు అందించాము.

గత ఏడాది నుండి కొత్తగా ఎస్.ఎస్.సి. (S.S.C.)లో అత్యధిక మార్కులు సాధించిన 10 మంది పిల్లలకు ఏ కార్పోరేట్ కళాశాలలో చేరినా సరే సగం ఫీజును భరించడానికి యాజమాన్యం ముందుకు వచ్చింది. గత ఏడాది 10 మంది విద్యార్థులకు ఈ విధంగా సాయం చేయడం జరిగింది. ఈ సౌకర్యాన్ని ఈ ఏడాది మరింతగా విస్తృతపరిచాం. ఈ ఏడాది (2008-09) నుండి అన్ని ఏరియాలకు కలిపి 50 మందికి ఈ అవకాశం కల్పిస్తున్నాం. అలాగే ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలకు చెందిన స్థానికులకు కూడా అవకాశం కల్పిస్తున్నాం. 500 కన్న అధిక మార్కులు వచ్చిన ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలకు చెందిన 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరుగుతోంది. దీనిపై స్థానిక పర్సనల్ డిపార్టుమెంట్‌లో పూర్తివివరాలు తెలుసుకోవచ్చు.

**ప్ర. ఆర్మీ, పోలీసు రిక్రూట్‌మెంట్ ర్యాలీల ట్రైనింగ్ కాలాన్ని పెంచడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఆశిస్తున్నాం?**

❑ సింగరేణి సేవాసమితి ద్వారా ఇచ్చిన శిక్షణల వల్ల ఇప్పటి వరకూ 501 మందికి ఆర్మీ, పేరామిలటరీ, పోలీసు, నేవీ వంటి శాఖల్లో ఉద్యోగాలు పొందారు. అయితే ఎంపికవుతున్న వారి శాతం 10-11 మధ్యనే ఉంటోంది. దీనిని మరింత పెంచడం కోసం శిక్షణా కాలాన్ని నెల రోజుల నుంచి 3 నెలలకు పెంచాలని నిర్ణయించాం. దీని వలన ఎంపికయ్యే వారి సంఖ్య ఇంకా పెరుగుతుందన్న నమ్మకం మాకుంది.

**ప్ర. సేవాసమితి కార్యక్రమాలు గత ఏడాది ఎలా సాగాయి? రాబోయే సంవత్సరంలో ఇంకా ఏమేం చేయబోతున్నారు?**

❑ సింగరేణి సేవాసమితి కార్యక్రమాలు ఏటేటా విస్తృతపరుస్తున్నాం. గత ఏడాది 23 రకాల ఉపాధి శిక్షణలు ఇప్పించగా వీటిలో 1067 మంది శిక్షణ పొందారు. వీరిలో 486 మంది స్వయం ఉపాధి పొందారు. అంతేకాక స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకొనే వారికోసం ఖాదిగ్రామోద్యోగ్‌తో మాట్లాడి 105 మందికి రూ. 50 లక్షల రూపాయలు రుణాలు ఇప్పించడం కూడా జరిగింది. దీనిలో రూ. 18 లక్షలు సబ్సిడీ ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్, టెక్నికల్ కన్సల్టేషన్ ఆర్గనైజేషన్స్ (ఎపిట్కో) వారి సాయంతో బెల్లంపల్లిలో వివిధ రకాల సాఫ్ట్‌వేర్ ఉపాధి కల్పనా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించాం. దీనిలో 200 మంది శిక్షణ పొందుతున్నారు. అలాగే రాష్ట్రంలోనే తొలిసారిగా 12/12 అనే పథకం పిల్లల కోసం భూపాలపల్లి నుంచి ప్రారంభించాం. 12 సంవత్సరాలు గల పిల్లలకు 12 శాతం రక్తం ఉండాలన్న ఉద్దేశంతో దీనిని ప్రారంభించి మందులు పంపిణీచేశాం. అలాగే నిమ్స్ వారికి మన కంపెనీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందించడానికి ఒక మెగామొబైల్ యూనిట్‌ను కూడా బహూకరించాం. ఇక ఈ ఏడాది ప్రత్యేకించి ఈ క్రింది కార్యక్రమాలు చేపట్టాలన్న ఆలోచనలో ఉన్నాం.

- ★ 100 మంది ప్రాజెక్టు ప్రభావిత / సమీప గ్రామాల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,000/-ల విలువ గల పుస్తకాలు, నోట్‌బుక్స్ మొదలైనవి అందించడం
- ★ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కావలసిన పుస్తకాలను సి.ఇ.ఆర్. క్లబ్బులో గల లైబ్రరీల్లో అందుబాటులో ఉంచడం.
- ★ మహిళలకు, కుటుంబ సభ్యులకు ఉపయోగపడే కుటుంబ సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలలో శిక్షణ
- ★ సేవాసమితి ద్వారా ప్లేస్‌మెంట్ సెంటర్లు ప్రారంభించడం వంటివి

**ప్ర. పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం గురించి తెలియచేయండి?**

❑ ఈ ప్రాంత విద్యార్థులకు ముఖ్యంగా కార్మికుల పిల్లలకు అందుబాటులో సాంకేతిక విద్యను తేవాలన్న యోచనతో సంస్థ తరపున పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించాలని నిర్ణయించాం. దీనిని 2008-09 లో శ్రీరాంపూర్‌లో ప్రారంభించబోతున్నాం. పాలిటెక్నిక్ కళాశాలల కోసం రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎంట్రెన్స్ పరీక్షలో పాల్గొన్న వారికి దీనిలో అవకాశం కల్పిస్తాం. అయితే యాజమాన్యం మనదే కనుక యాజమాన్యం కోటాకింద 50 శాతం సీట్లను మన ఉద్యోగుల పిల్లలకు కేటాయించడం జరుగుతుంది. అలాగే సమీప ప్రాంతాల ప్రజల పిల్లలకు దీనిలో అవకాశం కల్పిస్తాం.


**ప్ర. ఇంకా సమీప గ్రామాలు, ప్రాజెక్టు ప్రాభావిత గ్రామాల ప్రజలకు కంపెనీ అందిస్తున్న సేవల గురించి తెలియచేయండి?**

❑ సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యతగా ఇప్పటివరకూ అనేకానేక కార్యక్రమాలు చేపట్టింది. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కోసం ఇప్పటి వరకూ షేప్ కింద రూ. 84 కోట్లు (2003 నుంచి 2007 వరకూ) ఖర్చు చేసింది. వీటితో వివిధ గ్రామాల్లో రోడ్లు, భవనాలు, మంచినీటి సౌకర్యం, పాఠశాలలకు అదనపు గదులు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఈ ఏడాది దొర్లి, ఖైరిగూడ (అదిలాబాద్ జిల్లా) ప్రాంత గిరిజనులకు, భూపాలపల్లిలోని ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలకు సింగరేణి కంపెనీ ఆసుపత్రులలో ఉచితవైద్య సేవలకు అనుమతించడం జరిగింది. ఇవే కాక వివిధ రకాల ఉపాధి శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం, వైద్య శిబిరాల నిర్వహణ మొదలైనవి చేపడుతున్నాం. నిమ్స్ వారి సహకారంతో మణుగూరులో ఒక మెడికల్ క్యాంపు నిర్వహించాం. ఇక్కడ గుర్తించబడిన కొన్ని సీరియస్ కేసులను హైదరాబాద్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించి శస్త్ర చికిత్సలు చేయించడం జరిగింది.

**ప్ర. కార్మికులకు, వారి కుటుంబీకులకు మీరిచ్చే సందేశం....**

గత ఏడాది మనమంతా సమిష్టి కృషితో నిర్దేశించిన 405 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి అనేక కొత్త రికార్డులు నెలకొల్పాం. ఈ ఏడాది కూడా మరింత మెరుగైన ఫలితాలు రాబట్టడానికి 2.55 ఓ.ఎం.ఎస్.ను సాధిస్తూ, నిర్దేశించుకొన్న 435.6 లక్షల టన్నుల ఉత్పత్తిని కూడా సాధించడానికి అందరూ ఒకే కుటుంబ భావనతో కృషి చేయాలని కోరుతున్నాను.

**"ఆరోగ్యమే మహా భాగ్యము" అనే నానుడి ననుసరించి మీ ఆరోగ్యంపై మరియు మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యముపై శ్రద్ధ వహించవలసిన బాధ్యతను విస్మరించరాదు. ఉత్తమమైన అభిరుచులను ప్రతి ఒక్కరు అలవరుచుకోవలసిన ఆవశ్యకతను మరువకూడదు. విద్య, వినయం, క్రమశిక్షణ, "ఆశావహ దృక్పథము ప్రగతిపథ జీవనానికి నాంది" అనే సత్యమును ఎల్లప్పుడు గుర్తించుకోవాలి. మీ జీత భత్యాలను మంచి అవసరాల నిమిత్తము మాత్రమే వినియోగించండి.**



## "ఆ(...ఫ్రీయేగా"! టెలీఫిల్మ్ సిడిని ఆవిష్కరించిన డైరెక్టర్ (పా)

*సింగరేణి కాలరీస్ కార్పొరేట్ కమ్యూనికేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్మించిన "ఆ(...ఫ్రీయేగా!" టెలీఫిల్మ్ సి.డి.ని 16.02.2008న కొత్తగూడెంలోని ఇల్లెందు క్లబ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (పా) శ్రీ ఎల్. శశిధర్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టెలీఫిల్మ్ ప్రివ్యూ చేసారు. ఆ తరువాత శ్రీ శశిధర్ మాట్లాడుతూ గుట్కా, హెచ్.ఐ.వి./ఎయిడ్స్, ఆరోగ్యం లాంటి విషయాలపై కూడా అందరిలో అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా శ్రీ జి. అయిలయ్య, జి.యం. (వెల్ఫేర్), శ్రీ సి. సింహాచలం, ఏజియమ్ (పర్సనల్), శ్రీ జనార్ధనరావు, ఏజియమ్, శ్రీ టి శేషసాయి, పర్సనల్ మేనేజర్, శ్రీ వి.వి. సుబ్రహ్మణ్యం జూ. కమ్యూనికేషన్ ఆఫీసర్, శ్రీ గణాశంకర్ పూజారి, సి.సి.ఓ., శ్రీ కె. వి. రమణ, పి.ఆర్.ఏ. తదితరులు పాల్గొన్నారు.*

# ప్రమాదాలను శూన్యం చేయడమే మన లక్ష్యం

**- ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎస్. నర్సింగ్‌రావు**




**"గత కొంతకాలంగా కంపెనీ స్థాయిలో తీసుకొంటున్న చర్యలు ఈ ఏడాది ప్రమాదాలు బాగా తగ్గించడానికి ఎంతో మేలు చేశాయి. అయితే ఇంతటితో మనం సంతృప్తి చెందడం లేదు. వీటిని శూన్యం చేయడమే మన లక్ష్యం" అని మన ఛైర్మన్ అంటే ఎం.డి. శ్రీ ఎస్. నర్సింగ్‌రావు పిలుపునిచ్చారు.**

మార్చి 11, 2008, హైద్రాబాద్‌లో జరిగిన 35వ వార్షిక రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశంలో ఇంకా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఎస్.జె. సిబాల్, గుర్తింపు కార్మికసంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ వై. గట్టయ్యతోపాటు మన డైరెక్టర్లు శ్రీ జె.వి. దత్తాత్రేయులు డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ డి.ఎల్.ఆర్ ప్రసాద్, డైరెక్టర్ (పి అండ్ పి), శ్రీ ఎల్. శశిధర్ డైరెక్టర్ (పా), శ్రీ ఇ.వి. కృష్ణారెడ్డి డైరెక్టర్ ఫైనాన్స్, శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు డైరెక్టర్ (ఇ అండ్ ఎం), శ్రీ శశికపూర్, సి.జి.ఎం. సేఫ్టీ , అన్ని ఏరియాల గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. ఉదయం ప్రారంభమైన సమావేశం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో రక్షణ పై సమీక్షతో పాటు అనేక క్రొత్త నిర్ణయాలు కూడా తీసుకున్నారు.



## డైరెక్టర్ (ఇ అండ్ ఎమ్)గా అధికార బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు

సింగరేణి కాలరీస్ సంస్థలో డైరెక్టర్ (ఇ అండ్ ఎమ్)గా శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు గారు 21.03.2008 అధికార బాధ్యతలు స్వీకరించారు. వీరు గతంలో సి.జి.ఎమ్ (ఇ అండ్ ఎం) యూజీమైన్స్ గా పదవి బాధ్యతలు నిర్వహించేవారు.

రక్షణ, నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు గారిని కార్పోరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు ఈ సందర్భంగా అభినందించారు.

## బయోడీజిల్ - దాని యొక్క ఉపయోగాలు

మనదేశము 2/3 వంతు పెట్రోలియం ఉత్పత్తులను ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకుంటోంది. దీనికి సుమారు మనము 80,000 కోట్ల విదేశీ ధనాన్ని వినియోగిస్తున్నాము. దీంట్లో కనీసం 5 శాతం దిగుమతిని తగ్గించుకున్నట్లయితే సుమారు 4,000 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీని ఆదా చేసిన వారమవుతాము. దానికి ప్రత్యామ్నాయమే బయోడీజిల్. పెట్రోలియం వాడకాల వల్ల గాలి కాలుష్యము పెరిగిపోతోంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌కి కారణమవుతూన్నయి. కానీ బయోడీజిల్ వల్ల వాతావరణ కాలుష్యముండదు. బయోడీజిల్ మొక్కలు వలన పచ్చదనముంటుంది. మనము ఒక్క గింజలనే ఉపయోగిస్తాము. దీనికి పెద్దగా పెట్టుబడి అవసరము కూడా లేదు. జట్రోఫా ఎటువంటి నేలలో అయినా పండుతుంది. నీటి వసతి కొద్దిగా ఉంటే చాలు. దీనికి ప్రభుత్వము కూడా అనేక విధాల ప్రోత్సహిస్తోంది. ముందుముందు బయోడీజల్‌నే ఎక్కువ వాడటానికి ప్రయత్నించాలి.

బయోడీజిల్ ఉపయోగాలు : 1. దీనిని మామూలు పెట్రోలు యింజన్లకీ వాడవచ్చు. మార్పులు చేర్పులు అవసరము లేదు.

2. ఇది ప్రకృతి సిద్ధముగా చెట్ల నుండే తీస్తాడు. క్రూడాయిల్ లాగా ఏ మాత్రం కర్మాగారాలలో వేరు చేయనవసరం లేదు. (ఇథనాల్ కొద్దిగా కలుపుతారు)

3. ఈ డీజిల్ భూమిలో కలిసినా నష్టము లేదు. దీనిలో సల్ఫర్ ఉండదు. పర్యావరణ పరంగా సురక్షితము.

4. మునుముందు అందరూ బయోడీజిల్‌ని వాడి భూమిని కాలుష్యము నుండి కాపాడాలి.

5. ప్రభుత్వము కూడా బయోడీజల్ మొక్కలైన జట్రోఫాను ప్రోత్సహిస్తోంది. దానికి అందరూ సహకరించాలి.

**- జి.వి.యస్. ప్రభాకరరావు,** మేనేజర్ ఎన్విరాన్‌మెంట్ సెల్, ఇల్లందు



# పంచ్ ఎంట్రీలతో బహుముఖ ప్రయోజనం

**సింగరేణి సంస్థ నేడు ప్రపంచంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక టెక్నాలజీనీ, మైనింగ్ పద్ధతులను కూడా ఆకలింపు చేసుకొని అనువైన చోట వీటిని అమలు జరుపుతోంది. తద్వారా అధికోత్పత్తికి మార్గాలు వేసుకొంటోంది. రామగుండం-ఓసి-2 గని నుంచి అడ్రియాల షాఫ్ట్‌లోకి మార్గం చేస్తున్న ఈ పంచ్ ఎంట్రీ కూడా ఇలాంటి అత్యాధునిక మైనింగు పద్ధతుల్లో ఒకటిగా పేర్కొనవచ్చు.**

### పంచ్ ఎంట్రీ అంటే ఏమిటి?

ఓపెన్ కాస్ట్ గని గోడనుంచి సమీపంలోని భూగర్భ గనిలోని త్రవ్వే మార్గమే పంచ్ ఎంట్రీ

రామగుండం-3 ఏరియాలోగల ఓసిపి-2 గని ఒక వైపు దాదాపు బౌండ్రి వరకూ వెళ్ళింది. దీనికి దాదాపు ఆనుకునే ఉంది. జి.డి.కె-10ఎ గని మరియు ప్రతిపాదిత అడ్రియాల గని. జి.డి.కె.-10ఎ గనిలో ఇప్పుడు 220 మీటర్ల లోతున తవ్వకాలు జరుగుతున్నాయి. అలాగే ఓ.సీ. గనిలో కింది భాగం ప్రతిపాదిత అడ్రియాల బొగ్గు గనికి బొగ్గు పొరతో విభజించబడి ఉంది. ఈ పరిస్థితిని బొగ్గు రవాణాకు ఉత్పత్తికి అనుకూలంగా మార్చుకోవడానికి పంచ్ ఎంట్రీ విధానాన్ని ఇక్కడ అవలంభించాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలో ఓ.సీ.గని గోడ (హైవాల్)కు పంచ్ (కన్నం-లేదా సొరంగమార్గం) తవ్వుతూ జి.డి.కె.-10ఎ పని ప్రాంతానికి మార్గం వేస్తున్నారు. ఇలా చేస్తున్నపుడు కూడా ఈ సొరంగమార్గంలో ఉన్న బొగ్గును కూడా మనం వెలికితీస్తాం. ఈ పంచ్ (సొరంగం) తవ్వడానికి రోడ్ హెడ్డర్ అనే యంత్రాన్ని వాడుతున్నారు. సొరంగం పూర్తయ్యాక భూగర్భగనిలో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న ఇంక్లైన్ బొగ్గును బెల్టు ద్వారా ఓసి గనికి పంపిస్తారు. అక్కడి నుంచి లారీలు, బెల్టు ద్వారా సి.హెచ్.పి.కి తరలిస్తారు.

పై ప్రక్రియ వలన జి.డి.కె-10ఎలో ఇప్పటి వరకు బెల్ట్ ద్వారా చాలా దూరం అంటే దాదాపు 3000 మీటర్లు ప్రయాణించాల్సిన బొగ్గు ఇప్పుడు అతి తక్కువ దూరం ఖర్చు, సమయంతో బయటకు రవాణా అవుతోంది. అంతేకాదు గనిలోనికి ఈ సొరంగ మార్గల ద్వారా ఇప్పటికన్నా ఎక్కువగా గాలి ధారళంగా పంపించే అవకాశం ఏర్పడింది.

**అడ్రియాల గని :** ఈ పంచ్ ఎంట్రీల ద్వారా 25 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యంగా గల మెగాలాంగ్ వాల్ గనికి బహుళ ప్రయోజనం కలగనుంది. ఈ ఎంట్రీల ద్వారా లాంగ్‌వాల్‌కు పేస్‌లు ఏర్పాటు చేయడం, యంత్ర సామగ్రి రవాణా, బొగ్గు బయటకు పంపడం వంటివి చేయనున్నారు. దీంతో లక్షల రూపాయల వ్యయం ఆదా చేయనున్నారు. సింగరేణిలో అతిపెద్దదైన అడ్రియాల గని 2010-11లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.



జి.డి.కె.-10ఎలోనికి తీస్తున్న పంచ్ ఎంట్రీ సొరంగమార్గం



సొరంగమార్గం త్రవ్వుతున్న రోడ్ హెడర్

"ఈ పంచ్ ఎంట్రీ పద్ధతి సింగరేణిలో ఇదే ప్రథమం. ఉత్తమమైన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలంటే మనం ఆధునిక సాంకేతిక, యాంత్రిక పద్ధతుల్ని ఆవలంభించక తప్పదు. ఈ కొత్త పద్ధతి ద్వారా కూడా మనం విజయవంతంగా బొగ్గు ఉత్పత్తి చేయగలమన్న విశ్వాసం నాకు ఉంది."

**- శ్రీ జె.వి. దత్తాత్రేయులు**
డైరెక్టర్ ఆపరేషన్స్



*2008 ఫిబ్రవరిలో పంచ్ ఎంట్రీలను ప్రారంభిస్తున్న శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్స్. చిత్రంలో శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు, జి.యం. ఆర్.జి.-3, శ్రీ మనోహర్‌రావు, సి.జి.యం. ఆర్.జి.-1, శ్రీ రాజేందర్‌రెడ్డి, జి.యం. ఆర్.జి.-2, శ్రీ టి. నాగేశ్వరరావు, పి.ఓ.(ఓ.సి.పి.2) శ్రీ వీరారెడ్డి, ఏజెంట్ జి.డి.కె-10ఎ తదితరులు*

# బెడ్‌సైడ్ నర్సింగ్ అసిస్టెంట్ కోర్సు చేసిన యువతులకు వెంటనే ఉద్యోగాలు

## హైదరాబాద్ ఇమేజ్ హాస్పిటల్‌లో అవకాశం

**పట్టుదల కృషి ఉంటే నేటి సమాజంలో ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయి. అటువంటి వారికి చేయూతనివ్వడానికి సింగరేణి సేవా సమితి ఎప్పుడూ ముందుంటూనే ఉంది. సేవాభావంతో ఉపాధి పొందే బెడ్‌సైడ్ నర్సింగ్ అసిస్టెంట్ అనే కొత్త కోర్సును సేవా సమితి ప్రారంభించగా దీనిలో మొదటి బ్యాచ్ వారికి ఆ వెంటనే ఉద్యోగావకాశాలు దొరుకాయి. 21 మంది యువతుల విజయగాథ ఇది.**

సాఫ్ట్‌వేర్ రంగం తర్వాత అంతటి డిమాండ్ ఉన్న నర్సింగ్ వృత్తిలో శిక్షణను ఇస్తే మెరుగైన ఉపాధి అవకాశాలను పొందవచ్చుననే ఉద్దేశ్యంతో జనవరి 17వ తేదీన "బెడ్‌సైడ్ నర్సింగ్ అసిస్టెంట్" అనే ఒక కొత్త కోర్సును ప్రారంభించడం జరిగింది. సింగరేణి సేవా సమితి, కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం రీజియన్ స్థాయిలో నిర్వహించిన ఈ మూడు నెలల శిక్షణా శిబిరాన్ని కొత్తగూడెంలోని మెయిన్ హాస్పిటల్‌లో జనవరి 17, 2008న మన డైరెక్టర్ పా శ్రీ ఎల్. శశిధర్ ప్రారంభించారు. కొత్తగూడెం రీజియన్ వ్యాప్తంగా దాదాపు 40 మంది నిరుద్యోగ యువతులు ఈ కోర్సులో చేరేందుకై దరఖాస్తు చేసుకోవడం, వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఈ కోర్సు పట్ల అభిలాష, ఆసక్తి ఉన్న 30 మంది యువతులను ఎంపిక చేయడం జరిగింది.





బెడ్‌సైడ్ నర్సింగ్ కోర్సు ప్రారంభోత్సవ సందర్భంగా ప్రసంగిస్తున్న శ్రీ ఎల్. శశిధర్ డైరెక్టర్ (పా), చిత్రంలో శ్రీ డి.యల్.ఆర్. ప్రసాద్, డైరెక్టర్ (పిఅండ్‌పి), శ్రీ జి.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్స్, డా॥ కె. ముకుందరావు సి.యం.ఎస్., శ్రీ యం. గంగిరెడ్డి, సి.జి.యం. పర్సనల్

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంకా డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ (ప్లానింగ్-ప్రాజెక్ట్స్) శ్రీ డి.ఎల్.ఆర్. ప్రసాద్, అప్పటి డైరెక్టర్ (ఇ అండ్ ఎం) శ్రీ ఇ. రాజారావు సి.ఎమ్.ఎస్. డా॥ కె. ముకుందరావు, సి.జి.ఎమ్ (పర్సనల్) శ్రీ ఎమ్. గంగిరెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) కార్యదర్శి శ్రీ విల్సన్ కృష్టఫర్, ప్రాతినిధ్య సంఘం (ఐ.ఎన్.టి.యు.సి) కార్పోరేట్ బ్రాంచ్ కార్యదర్శి శ్రీ కె. నరేష్ కుమార్, సేవా సభ్యులు పాల్గొన్నారు.

మెయిన్ హాస్పిటల్‌కు అనుబంధంగా ఉన్న సింగరేణి కాలరీస్ నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ పెరినా ఆధ్వర్యంలో చక్కని క్రమశిక్షణతో మూడు నెలలపాటు తరగతులను నిర్వహించారు. ప్రతి రోజూ థియరీ క్లాసులతో పాటు మెయిన్ హాస్పిటల్ వార్డులలో వీరికి ప్రత్యేక ప్రాక్టికల్స్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కోర్సు ఏర్పాటు చేసిన నాటి నుండి శిక్షణా కాలం పూర్తయ్యే వరకు నిరంతరం సింగరేణి ఎంప్లాయీస్ వైవ్స్ అసోసియేషన్ (సేవా) సభ్యులు వీరికి వెన్నంటి ఉన్నారు. ముఖ్యంగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు ఎప్పటికప్పుడు వీరిని గురించి తెలుసుకుంటూ, విద్యార్థినులను కలుసుకుంటూ మీకు మేమున్నాం, శ్రద్ధగా శిక్షణను పూర్తి చేయండి అంటూ వారికి ఇచ్చిన ధైర్యం ఇవ్వడం విద్యార్థినులలో ఎంతో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించింది. మూడు నెలల శిక్షణా కాలంలో విద్యార్థినులందరూ ఎంతో క్రమశిక్షణతో తరగతులకు హాజరవుతూ ఈ కోర్సును 29 మంది విద్యార్థినులు విజయవంతంగా పూర్తిచేశారు.

ఏప్రిల్ 17వ తేదీన జరిగిన ముగింపు కార్యక్రమానికి చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా. కె. ముకుందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు, గౌరవ అతిథులుగా జనరల్ మేనేజర్ (వెల్ఫేర్) శ్రీ జి. అయిలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన 29 మంది విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందచేయడం జరిగింది.

**ఇమేజ్ ఆసుపత్రిలో ఉద్యోగావకాశాలు :** కష్టపడ్డవారికి అదృష్టం వెన్నంటే ఉంటుంది. శిక్షణ పూర్తి చేసిన మరుసటి రోజే అంటే ఏప్రిల్ 18 వ తేదీన ఇమేజ్ హాస్పిటల్, హైదరాబాద్ వారు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూకు హాజరైన విద్యార్థినులందరూ మంచి ప్రతిభ కనబరిచారని ఇమేజ్ హాస్పిటల్‌కు చెందిన జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కె. బాలత్రిపుర సుందరి తెలియచేశారు. అదే విధంగా ఎంపికైన వారు హైదరాబాద్‌లో ఉద్యోగాలలో చేరడానికై తీసుకువెళ్ళడానికి ఏప్రిల్ 25 వ తేదీన ఇమేజ్ హాస్పిటల్ వారి ప్రత్యేక వాహనం కొత్తగూడెం రావడం జరిగింది. ఈ కోర్సు పూర్తిచేసిన వారందరూ ఉద్యోగాలకు ఎంపిన అయినప్పటికీ వ్యక్తిగత కారణాల వలన ఎనిమిది మంది వెళ్లలేక పోయారు. మిగిలిన 21 మంది యువతులు ప్రస్తుతం ఇమేజ్ హాస్పిటల్, హైదరాబాద్‌లో బెడ్ సైడ్ నర్సింగ్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. తమ పిల్లలకు మంచి ఉపాధి అవకాశం కల్పించిన సింగరేణి సేవాసమితికి నర్సింగ్ అసిస్టెంట్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అందరి అభ్యర్థన మేరకు ఈ "బెడ్ సైడ్ నర్సింగ్ అసిస్టెంట్" కోర్సు రెండవ బ్యాచ్ అతి త్వరలో ప్రారంభించడానికి సింగరేణి సేవాసమితి సన్నాహాలు చేస్తోంది. ❖



కోర్సు పూర్తిచేసుకున్న సందర్భంగా సర్టిఫికెట్లు అందజేస్తున్న శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు, సేవ అధ్యక్షురాలు



ఇమేజ్ ఆసుపత్రికి బెడ్‌సైడ్ నర్సింగ్ అసిస్టెంట్‌లకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీ జి. ఐలయ్య, జి.యం. వెల్ఫేర్

# "సింగరేణి సేవాసమితి" ఆధ్వర్యంలో అపిట్కో 'అవగాహన సదస్సు"





"ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్" (ఎపిట్కో), హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 09.03.2008, బెల్లంపల్లిలోని ఎల్లందు క్లబ్‌లో నిరుద్యోగులకు "అవగాహన సదస్సు" నిర్వహించబడింది.

సింగరేణి సేవా సమితి వారిచే నిర్వహించబడిన వివిధ స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ పొందిన, ఉద్యోగుల / మాజీ ఉద్యోగుల పిల్లలు మరియు బెల్లంపల్లి ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు దీనిలో పాల్గొన్నారు. ఈ సదస్సుకు శ్రీ సి.వి.రెడ్డి, జి.యం. అధ్యక్షత వహించగా, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ జె.వి. దత్తాత్రేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా ఇప్పటికే ఎన్నో కోర్సులలో శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయని, భవిష్యత్‌లో మరిన్ని నూతన కోర్సులు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే 2008-09 విద్యా సంవత్సరంలో, బెల్లంపల్లి రీజియన్‌లోని సి.సి.సి.లో సింగరేణి యాజమాన్యం వారి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించబడుతుందని అన్నారు. శ్రీ సి.వి. రెడ్డి, జి.యం. మాట్లాడుతూ, ఎ.పి.ఐ.టి.సి.ఒ వారు అందిస్తున్న సహకారంతో వివిధ కోర్సులలో శిక్షణ పొందిన యువతీ యువకులు, స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించి మరికొంత మందికి ఉపాధి కల్పించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. శ్రీ ఎస్. శ్రీనివాసరావ్, మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి.ఐ.టి.సి.ఒ. శ్రీమతి అరుణారెడ్డి, అధ్యక్షులు, 'సేవా' బెల్లంపల్లి మరియు శ్రీ చిప్ప నర్సయ్య, డిప్యూటి జనరల్ సెక్రటరీ, ఎ.ఐ.టి.యు.సి గార్లు గౌరవ అతిథులుగా హాజరయ్యారు.

దాదాపు 300 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరైన ఈ కార్యక్రమంలో, అధికారులు, స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవటానికి తీసుకోవలసిన చర్యల గురించి, అందుకు వారందించే సహకారం గురించి పూర్తి అవగాహన కల్పించారు.



రామగుండం-1లో నాలుగు రకాల వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగిస్తున్న సేవ అధ్యక్షులు శ్రీమతి ఎ. విజయలక్ష్మి, చిత్రంలో శ్రీ ఎ. మనోహరరావు, సి.జి.యం., శ్రీ కె. మల్లిఖార్జునరావు, ఎస్.ఓ.టు., సి.జి.యం., శ్రీ కె.యస్. రంగప్రసాదరావు, (డి.జి.యం. పర్సనల్), శ్రీ దయాకర్‌రెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు



మణుగూరు సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో అగర్‌బత్తి తయారిలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సి.జి.యం. శ్రీ వి. రమేష్‌కుమార్ ప్రారంభించారు. చిత్రంలో ఇంకా సేవ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి రమేష్‌కుమార్ డి.జి.యం. పర్సనల్ శ్రీ చంద్రమౌళి, ఖాదీ గ్రామోద్యోగ్ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ రాంగోపాల్ కూడా ఉన్నారు.



ఇల్లందు ఏరియాలో మానసిక వికలాంగులైన పిల్లల కోసం ఇల్లందు బార్ అసోసియేషన్ మరియు సేవ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ దృశ్యం సేవ అధ్యక్షులురాలు శ్రీమతి సురేఖ మంత్రి కార్యదర్శి శ్రీమతి సరళావీరస్వామి తదితరులు తమ సేవలు అందించారు



ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా శ్రీరాంపూర్‌లోని ఆర్.కె.-6 ప్రాంతంలో ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగిస్తున్న ఏరియా జి.యం. శ్రీ కె. సుగుణాకర్‌రెడ్డి. చిత్రంలో శ్రీ పి. రామకృష్ణ, ఎ.జి.యం. పర్సనల్, శ్రీమతి సుజిని సుగుణాకర్‌రెడ్డి (సేవ అధ్యక్షురాలు), శ్రీమతి మంజుల కృష్ణారెడ్డి

జై సింగరేణి

# పురోగమన పథంలో మరో మైలురాయి 2007-08

## వరుసగా 6వ సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాల సాధన

**మన సంస్థ తన పురోగతిలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి మరో మైలురాయిని దాటింది. తొలిసారిగా 406 లక్షల టన్నుల బొగ్గు ఉత్పతిని సాధించి గత ఏడాది పై 8 శాతం అభివృద్ధి రేటును నమోదు చేసుకొంది. సమిష్టి కృషి, అంకిత భావంతో మన సింగరేణీయులు ఈ విజయాన్ని నమోదు చేసి కొత్త రికార్డులు అనేకం నెలకొల్పారు.**

## 2007-08లో లక్ష్యాల సాధనలో మన ఏరియాలు

| క్ర.సంఖ్య | ఏరియా | లక్ష్యం | సాధించినది | శాతం | ఏరియా ఉన్నతాధికారి | క్ర.సంఖ్య | ఏరియా | లక్ష్యం | సాధించినది | శాతం | ఏరియా ఉన్నతాధికారి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | బెల్లంపల్లి | 24.55 | 25.90 | 105.5 | శ్రీ సి.వి.రెడ్డి జనరల్ మేనేజర్ | 6. | రామగుండం-1 | 45.17 | 45.89 | 101.6 | శ్రీ ఎ. మనోహర్‌రావు చీఫ్ జనరల్ మేనేజర్ |
| 2. | మందమర్రి | 18.61 | 19.38 | 104.1 | శ్రీ ఆంథోనీరాజా జనరల్ మేనేజర్ | 7. | ఇల్లందు | 30.71 | 31.17 | 101.5 | శ్రీ ఆర్.ఎస్. మంత్రి జనరల్ మేనేజర్ |
| 3. | శ్రీరాంపూర్ | 36.12 | 37.24 | 103.1 | శ్రీ కె. సుగుణాకర్‌రెడ్డి జనరల్ మేనేజర్ | 8. | కొత్తగూడెం | 53.30 | 54.04 | 101.4 | శ్రీ సి.హెచ్. కృష్ణయ్య చీఫ్ జనరల్ మేనేజర్ |
| 4. | రామగుండం-2 | 53.23 | 54.75 | 102.8 | శ్రీ జి. రాజేందర్‌రెడ్డి జనరల్ మేనేజర్ | 9. | మణుగూరు | 74.97 | 71.39 | 95.2 | శ్రీ బి. రమేష్ కుమార్ చీఫ్ జనరల్ మేనేజర్ |
| 5. | రామగుండం-3 | 53.67 | 55.00 | 102.4 | శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు జనరల్ మేనేజర్ | 10. | భూపాలపల్లి | 14.67 | 11.24 | 76.6 | శ్రీ డి. రాములు జనరల్ మేనేజర్ |

### అత్యుత్తమ పనితీరుతో అత్యధిక ఇన్‌సెంటివ్‌లు పొందిన కార్మికులు వీరే

| కార్మికుని హోదా/పేరు | గని | ఏరియా | 2007-08 ఇన్‌సెంటివ్స్ ఫిబ్రవరి వరకు |
|---|---|---|---|
| **ఇ.పి. ఆపరేటర్స్** | | | |
| 1) శ్రీ గుండ్రెడ్డి గోపాలరెడ్డి | పి.కె. ఓ.సి | మణుగూరు | రూ. 27,967 |
| 2) శ్రీ వేముల అనంతరెడ్డి | జి.డి.కె.ఓ.సీ.-3 | రామగుండం-2 | రూ. 23,757 |
| **ఎస్.డి.ఎల్ ఆపరేటర్స్** | | | |
| 1) శ్రీ కె. శ్రీనివాస్ | జి.డికె.-8 | రామగుండం-2 | రూ. 17,859 |
| 2) శ్రీ ఎస్. మల్లేష్ | జి.డికె.-8 | రామగుండం-2 | రూ. 16,665 |
| **ఎల్.హెచ్.డి. ఆపరేటర్స్** | | | |
| 1) శ్రీ బి. బలేరు | వి.కె-7 | కొత్తగూడెం | రూ. 31,769 |
| 2) శ్రీ బి. మురళీధర్‌రెడ్డి | వి.కె.-7 | కొత్తగూడెం | రూ. 28,487 |
| **కోల్ కట్టర్స్** | | | |
| 1) శ్రీ మర్రి సమ్మయ్య | మందమర్రి | కాశిపేట | రూ. 23,696 |
| 2) శ్రీ మాదాసు కొమరయ్య | మందమర్రి | కె.కె.5 | రూ. 20,801 |
| **ఇ.పి. ఫిట్టర్స్** | | | |
| 1) శ్రీ వి.పి.వి. సుబ్బారావు | భైరిగూడ ఓసి | బెల్లంపలి | రూ. 22.906 |
| 2) శ్రీ ఎ. నర్సింహచారి | భైరిగూడ్ ఓ.సి | బెల్లంపల్లి | రూ. 22,090 |
| **ఇ.పి. ఎలక్ట్రీషియన్స్** | | | |
| 1) శ్రీ ఎం. రవీంద్రాచారి | భైరిగూడ ఓ.సి. | బెల్లంపల్లి | రూ. 24,576 |
| 2) ఎ. రాజలింగు | భైరిగూడ ఓ.సి | బెల్లంపల్లి | రూ. 24,108 |

### భవిష్యత్ ప్రణాళికలు

#### ఈ ఏడాది (2008-09)లో ఉత్పత్తి లక్ష్యం

| | | |
|---|---|---|
| లక్ష్యం | : | 435.6 లక్షల టన్నులు |
| గత ఏడాది కన్నా సాధించాల్సిన వృద్ధి | : | 8 శాతం |
| ఓసీ గనుల నుంచి తీయాల్సినది | : | 302.5 లక్షల టన్నులు |
| యూజీ హాండ్ సెక్షన్ నుంచి | : | 40 లక్షల టన్నులు |
| యూజీ మెకనైజ్డ్ నుంచి | : | 93.1 లక్షల టన్నులు |

#### 2007-08 నుంచి 2011-12 వరకు లక్ష్యాలు

రూ. 1425.12 కోట్ల వ్యయంతో 18 కొత్త ఓసీ గనులు ప్రారంభించనున్నాం. వీటి నుంచి ఏటా 249 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. భూగర్భగనులలో అత్యధిక కెపాసిటీగల 5 డీప్ షాఫ్ట్ లాంగ్‌వాల్ గనులను 1382 కోట్ల రూపాయల వ్యయంతో తెరవనున్నాం. వీటి నుంచి ఏటా 87.47 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయనున్నాం.

# ఓసీ గనులకు ఆదర్శం ఖైరిగూర ఓ.సీ.



ఉత్పత్తి, ఉత్పాదన, రక్షణ మొదలైన అనేక విషయాల్లో బెల్లంపల్లి ఏరియాలో గల ఖైరిగూర ఓసీగని ఆదర్శ ప్రాయంగా నిలుస్తోంది. 2007-08లో 140 శాతం ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన ఈగనికి అనేక ప్రత్యేకతలున్నాయి.

**2007-08కి బొగ్గు లక్ష్యం : 10.00 లక్షల టన్నులు**
**సాధించినది : 14.02 ల. టన్నులు**
**ఓ.బీ లక్ష్యం : 63 లక్షల క్యూబిక్ మీటర్లు**
**సాధించినది : 53 లక్షల క్యూబిక్ మీటర్లు**

ప్రాణాపాయ ప్రమాదాల సంఖ్య : గని ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ ఏమీ లేవు.
ప్రాజెక్టు అధికారి : సి.హెచ్. జయరామకృష్ణ
మేనేజర్ : కె. రఘుకుమార్
ప్రాజెక్టు ఇంజనీర్ : డి. వెంకట్రావు

### ఖైరిగూర ఓపెన్ కాస్ట్ గర్వించదగిన కొన్ని విషయాలు

1. 2006-07 - 169% ఉత్పత్తి
2. 2007-08 - 140% ఉత్పత్తి
3. ప్రాజెక్ట్ ప్రారంభం నుండి నేటి వరకు మరణ ప్రమాదాలు ఏమి లేవు.
4. 2005-2007లో తీవ్ర ప్రమాదాలు కూడా శూన్యమే.
5. అత్యధిక ఉత్పత్తి 12,787 టన్నులు తేదీ. 17.12.2006 నాడు సాధించినాము. ఒక్క యూనిట్ అనగా ఒక్క షావల్, 4 డంపర్‌లతో దీనిని సాధించాము.
6. ప్రి-వేబిన్ నుండి అత్యధిక బొగ్గు రవాణా 8,193 టన్నులు తేది. 13.09.07 నాడు జరిగినది.
7. 2006 మరియు 2007 సంవత్సరములలో వార్షిక రక్షణ వారోత్సవాలలో బెస్ట్ పెర్‌ఫార్మెన్స్‌కుగాను మొదటి బహుమతి రాగా 2007 రక్షణ వారోత్సవాలలో సింగరేణిలో ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగినది.

### ఖైరిగూర ఓసిపి యొక్క కొన్ని ప్రత్యేకతలు

1. ప్రి-వేబిన్ బొగ్గు రవాణా పద్ధతి - కావలసిన బొగ్గు మాత్రమే లారీలోనికి జారుతుంది. ఖాళీ లారీని, లోడు లారీని తూకం చేయనవసరం లేదు.
2. ఆటోమేటిక్ డస్ట్ సప్రెషన్ సిస్టం : డంపర్ బొగ్గు పోయుటకు క్రషర్ వద్దకు వచ్చినపుడు సెన్సార్ సిస్టమ్ ద్వారా నీళ్ళు చట్టడం ప్రారంభమౌతుంది.
3. సి.హెచ్.పి.లో బెల్టు పుల్ కార్డు స్విచ్ గుర్తించుట కొరకు ఇండికేటర్ లైటు అమర్చబడినది.
4. క్వారీ ఏరియాలోని నీరు మొత్తము ఒక ప్రదేశమునకు చేరునట్లు సంప్ ఏర్పాటు చేయబడినది.
5. విద్యుత్ దీపాలు : రవాణా చేయుటకు వీలుగా డీజిల్‌తో నడుచు సిగ్మ జనరేటర్స్ లైటింగ్ టవర్స్ (2nos.) ఒక్కొక్క టవర్‌పై 10 చొప్పున 400 వాట్స్ లైట్స్ ఏర్పాటు చేయబడ్డాయి.
6. క్వారీ మొత్తం వన్ వే హాల్ రోడ్స్ ఏర్పాటు చేయడము ద్వారా వాహనాల ప్రమాదాలు నివారించడమైనది.
7. మెయిన్ పవర్ ఆగిపోయినట్లైతే ఏ ఉత్పత్తి గాని రవాణా గాని ఆగకుండ డీజిల్‌తో పనిచేయు జనరేటర్ ఎప్పుడూ అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ✤



విజయోత్సాహంలో ఖైరిగూడ ఓ.సి. అధికారులు కార్మికులు సిబ్బంది

### ఉత్పత్తి సాధనలో సింగరేణిలో టాప్ 10 ఓసీ మైన్స్

| క్ర.సం. | గని పేరు | ఏరియా | వార్షిక లక్ష్యం | సాధించినది | శాతం | ప్రాజెక్ట్ అధికారి |
|---|---|---|---|---|---|---|
| 1. | బెల్లంపల్లి ఓసీపి (విస్తరణ) | బెల్లంపల్లి | 4.54 | 7.76 | 171% | శ్రీ ఎస్.డి. హబీబ్ హుస్సేన్ డి.జి.యం. |
| 2. | ఖైరిగూర ఓసీ | బెల్లంపల్లి | 10.00 | 14.02 | 140% | శ్రీ సి.హెచ్. జయరాం కృష్ణ డి.జి.యం. |
| 3. | జలగం వెంగళారావు ఓసీ (సత్తుపల్లి) | కొత్తగూడెం | 15.00 | 19.16 | 127% | శ్రీ జె. రమేష్ డి.జి.యం. |
| 4. | కోయగూడెం ఓసీ | ఇల్లందు | 15.00 | 17.51 | 116.7% | శ్రీ ఎస్. రామానుజాచారి డి.జి.యం. |
| 5. | జె.కె.ఓ.సీ. | ఇల్లందు | 7.28 | 8.47 | 116.3% | శ్రీ ఎ. వీరాస్వామి ఎ.జి.యం. |
| 6. | మణుగూరు ఓసీ-4 | మణుగూరు | 23.00 | 25.96 | 112.8% | శ్రీ పి. ఉమా మహేశ్వర్ ఎ.జి.యం. |
| 7. | ఆర్.జి.ఓ.సీ.-1 | రామగుండం-3 | 15.00 | 16.25 | 108% | శ్రీ వి. విజయ్‌పాల్‌రెడ్డి డి.జి.యం. |
| 8. | ఆర్.జీ.ఓ.సీ.-2 | రామగుండం-3 | 25.00 | 26.28 | 105% | శ్రీ టి. నాగేశ్వరరావు ఎ.జి.యం. |
| 9. | శ్రీరాంపూర్ ఓసీ | శ్రీరాంపూర్ | 8.00 | 8.10 | 102% | శ్రీ ఇ. క్రిష్ణారెడ్డి ఎ.జి.యం. |
| 10. | మేడేపల్లి ఓసీ | రామగుండం-1 | 25.00 | 25.02 | 100% | శ్రీ ఎం. సుబ్బారావు డి.జి.యం. |

ఓ.సి. గనుల్లో నాల్గవ స్థానంలో నిలిచిన ఇల్లందు కోయగూడెం ఓ.సి. కార్మికులు, అధికారులు





# సింగరేణి పురోగమన పథంలో

**ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మన సింగరేణి వరుసగా 6వ సంవత్సరం విజయం సాధించి 406 టన్నుల రికార్డు స్థాయి ఉత్పత్తిని చేరుకొని పురోగమన పథంలో**

## భూగర్భగనులలో మేటి - కె.కె.-1

సింగరేణిలో భూగర్భ గనులన్నింటిలో కల్లా తలమానికంగా నిలుస్తోంది. కె.కె.1 గని 142 శాతం ఉత్పత్తి లక్ష్యాలు సాధించి ఆదర్శప్రాయంగా ఉంటోంది.

**ఉత్పత్తి లక్ష్యం : 1 లక్ష 63 వేల టన్నులు**
**సాధించినది : 2 లక్షల 31 వేల టన్నులు**
**శాతం : 141.7%**

**కొన్ని విజయాలు :**

1. ఫేస్ మెషినరీ మెయింటెనెన్సులో - 2007లో ప్రథమ బహుమతి
2. 2007-08లో ఎస్.డి.ఎల్. తలసరి ఉత్పత్తి : 179 టన్నులు


విజయోత్సాహంలో కె.కె.-1 శ్రమశక్తులు


కె.కె.-1 గని విజయ సారథులు

3. 2007లో ప్రాణాపాయ ప్రమాదాలు : శూన్యం
4. ఉత్పాదకత : 1.23

**గని మేనేజర్ వివరణ :**

గని ఎస్.ఓ.యం. శ్రీ కె. వెంకటేశ్వర్లు తాము సాధించిన విజయంపై వివరిస్తూ ఇలా అన్నారు. "వీటన్నింటికి కారణము - ముఖ్యంగా పని విధానంలో మార్పు, వినూత్న పద్ధతులు. అవి ముఖ్యంగా కార్మికుల, సూపర్‌వైజర్ల మరియు అధికారుల సహాయ సహకారము, ఓపిక, వినయము, బుద్ధి కుశలత, పనిలోనైపుణ్యత వంటివి ముఖ్యంగా ప్రభావము చూపినవి.

ప్రతి రోజు కంప్యూటర్ మస్టర్ బుకింగ్ 10-15 నిమిషములలో కార్మికులను డిస్ట్రిబ్యూషన్ చేయడం దాదాపు 45-50 నిమిషములలో పని స్థలములలో పని మొదలు పెట్టి, షిఫ్టు చివరిసమయము వరకు పని చేయుట వలన ఈ ఉత్పత్తిని సాధించగలిగాము.

ప్రతి బదిలీలో ఒక కోల్‌కటింగ్ గ్యాంగ్‌తో పాటు ఒక సపోర్ట్ గ్యాంగ్‌ను ఒక గంట ముందుగా పోవుటవలన బొగ్గు మరియు తగిన సపోర్ట్‌తో పని స్థలములు లభిస్తున్నాయి.

ఈ గనిలో అధికారికి సూపర్‌వైజర్‌కు, సూపర్‌వైజర్‌కు - కార్మికునికి, కార్మికునికి - అధికారికి అవినాభావ సంబంధము చాలాబాగా వున్నది. దీనివల్ల గొడవలు లేకుండా, చిన్న పెద్ద అనే తారతమ్యాలు ఆలోచించకుండా ప్రతి పనిని నా(మా)ది అనుకుంటూ చేయడం వలన ఈ ఘనతను సాధించుటకు దోహదపడింది. ఈ గనిలో ఒక్క సమ్మెకూడా ఏ విషయంపైన గాని జరుగలేదు.

ఈ సందర్భంగా మేము నమ్మిన - పాటించుచున్న విజయ సూత్రాలు ఇవే.

వన్ టీం - వన్ డ్రీం
వన్ ఫర్ అల్ - అల్ ఫర్ వన్
థింక్ గ్లోబల్లీ - యాక్ట్ లోకల్లీ

అనే ఆలోచనా విధానంతో ముందుకు పోయాము - పోతున్నాము - పోతాము కూడా. ఇదే మా ఆకాంక్ష."

### ఉత్పత్తి లక్ష్యాల సాధనలో సింగరేణిలో టాప్ 10 భూగర్భ గనులు

| క్ర.సం. | గని పేరు | ఏరియా | వార్షిక లక్ష్యం | సాధించినది | శాతం | గని అధికారి |
|---|---|---|---|---|---|---|
| 1. | కళ్యాణఖని-1 | మందమర్రి | 1.63 | 2.31 | 141.7% | శ్రీ కె. వెంకటేశ్వర్లు (ఎస్.ఓ.ఎం.) |
| 2. | జి.డి.కె-7 ఎల్.ఐ.సి. | రామగుండం-1 | 2.20 | 2.78 | 126.4 | శ్రీ కె. వెంకటేశ్వర్లు (ఎస్.ఓ.ఎం.) |
| 3. | కళ్యాణఖని-5 | మందమర్రి | 3.28 | 4.06 | 123.8 | శ్రీ ఎం. సురేష్ (డి.జి.ఎం.) |
| 4. | జి.డి.కె-8ఎ | రామగుండం-2 | 2.46 | 2.88 | 117.1 | శ్రీ కె. మోహన్‌రెడ్డి (ఎస్.ఓ.ఎం.) |
| 5. | కళ్యాణఖని-2 | మందమర్రి | 2.04 | 2.31 | 113.5% | శ్రీ జి. తిరుపతి (డి.జి.ఎం.) |
| 6. | ఎస్.ఆర్.-3&3ఎ | శ్రీరాంపూర్ | 3.60 | 4.07 | 113.1% | శ్రీ వి. రామ్మూర్తి (ఎస్.ఓ.ఎం.) |
| 7. | ఆర్.జి.ఓ.సి.-1 | శ్రీరాంపూర్ | 2.20 | 2.42 | 110.1% | శ్రీ ఎ. రాజేశ్వర్ (ఎస్.ఓ.ఎం.) |
| 8. | జి.డి.కె-2, 2ఎ | రామగుండం-1 | 3.40 | 3.67 | 108.1% | శ్రీ పి. సోమనాథం (ఎస్.ఓ.ఎం.) |
| 9. | ఆర్.కె | శ్రీరాంపూర్ | 4.06 | 4.30 | 106.0% | శ్రీ సిహెచ్. శ్రీనివాస్ (ఎస్.ఓ.ఎం.) |
| 10. | జి.డి.కె-1&3 | రామగుండం-1 | 2.60 | 2.70 | 104.0% | శ్రీ జాన్‌ఆనంద్ (కాలరీ మేనేజర్) |

# మరో మైలురాయి 2007-08

మరో మైలురాయిని దాటింది. గత ఏడాది సాధించిన విజయాలతోపాటు ఉత్తమ గనులు, కార్మికుల గురించి ఈ సెంటర్ స్ప్రెడ్‌లో వివరిస్తున్నాం.



భూగర్భ గనులో 2వ స్థానంలో నిలిచిన జి.డి.కె.-7 ఎల్.ఇ.పి. కార్మికులు, అధికారులతో విజయోత్సాహం పంచుకుంటున్న శ్రీ మనోహర్‌రావు, సి.జి.యం. ఇతర అధికారులు



## నాల్గవ స్థానంలో జి.డి.కె-8 ఎ గని

సింగరేణిలో 4వ స్థానంలో నిలిచిన జి.డి.కె. - 8 ఇంక్లైన్ తనదైన పద్ధతిలో ఉత్పత్తి సాధిస్తూ ప్రశంసలందుకొంటోంది. (2007-08లో)

| | | |
|---|---|---|
| లక్ష్యం | : | 2.46 లక్షల టన్నులు |
| సాధించింది | : | 2.88 లక్షల టన్నులు |
| శాతం | : | 117 |
| ఓ.ఎం.ఎస్ | : | 1.36 |
| ఉత్పత్తి వ్యయం తగ్గుదల | : | టన్నుకి రు. 1417ల నుంచి రు. 1127కి |

1) న్యూటెక్ రూఫ్ బోల్టర్లు విస్తృతంగా వాడటం

2) గని హాలేజీలో 60 ఎల్‌బి రెయిల్స్ వేయడం

3) ఈ గని, ఈ పని నాది అనే భావన అందరిలో కల్గించడం, పెద్ద చిన్నా తేడా లేకుండా కలిసి పని చేయడమే విజయరహస్యం. మేనేజర్‌గా పనిచేసిన వారు శ్రీ కె. మోహన్ రెడ్డి.

## ఆదర్శానికి మరో పేరు ఎస్.ఆర్.పి. 3 మరియు 3ఎ గని





సింగరేణి కార్మికులు అధికారులు తలుచుకొంటే ఏదైనా సాధించగలరన్న నానుడిని ఈగని నిరూపించి చూపింది. ఈ గనిలో బొగ్గు త్రవ్వకానికి యంత్రాలు లేకున్నప్పటికి మానవశక్తి విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ ఇక్కడ 4 లక్షల 7 వేల టన్నుల భారీ స్థాయి బొగ్గు ఉత్పత్తిని సాధించడం విశేషం.

| | | |
|---|---|---|
| గని లక్ష్యం | : | 3.6 లక్షల టన్నులు |
| సాధించింది | : | 4.07 లక్షల టన్నులు |
| శాతం | : | 113 |
| ఓ.ఎం.ఎస్ | : | 0.97 |
| ప్రాణాపాయ ప్రమాదాలు | : | శూన్యం |
| విద్యుత్ పొదుపు వలన టన్నుకు 6 మ్మే యూనిట్ల ఖర్చు | : | 19.47 నుంచి 15.92కు కుదించబడింది. |

గని ఎస్.ఓ.ఎం. శ్రీ వి. రామ్మూర్తి వివరణ ఇలా ఉంది. సమిష్టి కృషే ఈ విజయానికి మూలకారణం.

ఈ గనిలోని పంపింగ్ సిస్టమ్‌ను రీఆర్గనయిజ్ చేసి కొన్ని పంపులను తీసివేయడం జరిగింది. ఈ విధముగా పొదుపు పాటించడం వలన ఒక టన్ను ఉత్పత్తికి అయ్యే యూనిట్ విద్యుచ్ఛక్తిని 19.47 యూనిట్ల నుండి 15.92 యూనిట్లకు తగ్గించడమయినది.

మ్యాన్ రైడింగ్ సిస్టం : గనిలో కార్మికులు సులువుగా దిగటానికి, పైకి రావటానికి మ్యాన్ రైడింగ్ సిస్టం ఏర్పాటు చేయడానికి 5.67 కోట్ల ఖర్చుతో ఆమోదం పొంది పనులు పూర్తి అయి నవంబర్- 2007 నుండి ప్రారంభమయ్యింది. అధిక గ్రేడియంట్ గల ఈ గనిలో కార్మికులు దిగటానికి, పైకి రావటానికి ఇది సౌలభ్యంగా ఉంది. దీనివలన కార్మికుల ఉత్పాదకత పెరిగి వారి జీతాలు, ఇన్సెంటివ్‌లు అధికంగా పొందుతున్నారు.

ఈ గనిలో అధిక ఉత్పత్తిని ఉత్పాదకతకు సహకరించిన తోడ్పడిన కార్మికులను, సూపర్‌వైజర్లను, అధికారులను యూనియన్ నాయకులను జనరల్ మేనేజర్ శ్రీ కె. సుగుణాకర్ రెడ్డి, ఏజంట్ శ్రీ యస్. మోహన్‌రావు, గని మేనేజర్ శ్రీ వి. రామమూర్తి గార్లు అభినందించారు. ఇటీవల జరిగిన 42వ రక్షణ వారోత్సవాల సందర్భంగా ఈ గనికి 'ఎ' గ్రూప్ మైన్స్ క్యాటగిరిలో కోల్ డస్ట్ కంట్రోల్, సప్రెషన్‌కు ప్రథమ బహుమతి, వెంటిలేషన్ మరియు సపోర్టులో ద్వితీయ బహుమతి వచ్చినది. ✷

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ చిత్రమాలిక



భూపాలపల్లిలో నిర్వహించిన భారీ మహిళా ప్రదర్శన



భూపాలపల్లిలో...





రామగుండం-3లో...



రామగుండం-1లో...



రామగుండం-2లో...



ఇల్లందులో...



శ్రీరాంపూర్‌లో...



మందమర్రిలో....



బెల్లంపల్లిలో...



మణుగూరులో...





కొత్తగూడెంలో జరిగిన ముగింపు వేడుకల దృశ్యాలు



# ఉత్సాహపూరితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### సింగరేణి మహిళా చైతన్య దీపికలుగా మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఎంప్లాయిస్ వైవ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సౌజన్యంతో 10 ఏరియాల్లోనూ మహిళలు ఉత్సాహపూరిత, చైతన్యపూరితమైన వాతావరణంలో ఈ దినోత్సవాలు గొప్పగా జరుపుకొన్నారు. మహిళలకు క్రీడా సాంస్కృతిక పోటీల నిర్వహణతోపాటు వివిధ ఏరియాల్లో సేవా కార్యక్రమాలు అవగాహనా సదస్సులను సైతం నిర్వహించారు. మహిళా దిన్సోతవాన్ని సింగరేణిలో మాత్రం నిజమైన స్ఫూర్తితో నిర్వహించుకున్నారనీ, వేలాదిమంది మహిళలు దీనిలో ఉత్సాహంగా పాల్గొనడమే దీనికి నిదర్శనమని పలువురు వక్తలు వ్యాఖ్యానించడం గమనార్హం.

### 3 రోజులపాటవు వివిధ రకాల కార్యక్రమాలు

ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని దాదాపు అన్ని ఏరియాల్లోనూ 3 రోజులపాటు కార్యక్రమాలు జరుపుకొన్నారు. భూపాలపల్లి ఏరియాలో రామగుండం రీజియన్ స్థాయి ఉత్సవం జరిగింది. "సేవా" అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు సారధ్యంలో పట్టణ ప్రాంతంలో భారీ ర్యాలీని నిర్వహించారు. దీనిలో వేలాదిమంది మహిళలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సుమారు 3 గంటలు కొనసాగి మహిళలలో కొత్త స్ఫూర్తిని నింపింది. ర్యాలీకి ముందు మహిళలు ప్రతిజ్ఞ తీసుకున్నారు. అలాగే రామగుండం రీజియన్‌లోని మూడు ఏరియాలు, భూపాలపల్లితో సహా కల్సి స్థానిక అంబేద్కర్ స్టేడియంలో సేవా వస్తు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహిళా హస్త కళా నైపుణ్యానికీ, వారి శ్రమ శక్తి నిదర్శనంగా ఈ స్టాల్స్ నిలిచాయి. వీటిని సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు ప్రారంభించారు. వీరితో పాటు ఏరియా సేవా అధ్యక్షురాళ్లు శ్రీమతి లక్ష్మీ మనోహర్‌రావు (రామగుండం 1), శ్రీమతి కళావతి వెంకటేశ్వరావు (రామగుండం-3), శ్రీమతి వసుధా రాజేందర్ రెడ్డి (రామగుండం-2) శ్రీమతి పుష్పారాములు (భూపాలపల్లి) పాల్గొన్నారు.

### ఖాధీగ్రామోద్యోగ్ ద్వారా సబ్సిడీ రుణాల పంపిణీ

ఈ దినోత్సవంలో అంతర్భాగంగా సేవాసమితి ద్వారా శిక్షణ పొందిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకోవడానికి ఖాదీ గ్రామోద్యోగ్ వారి సౌజన్యంలో భారీగా రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 105 మందికి రూ. 50 లక్షల రుణాలు పంపిణీ చేయగా దీనిలో 18 లక్షలు సబ్సిడీగా ఇవ్వబడింది.

### 12/12 కార్యక్రమం

ఇంతేకాదు, రాష్ట్రంలోనే తొలిసారిగా 12/12 అనే జాతీయ స్థాయి కార్యక్రమానికి మహిళా దినోత్సవం సందర్భంగా భూపాలపల్లిలో అంకురార్పణ చేశారు. శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు దీనిని ప్రారంభించారు. 12 సంవత్సరాల వయసుగల బాల బాలికలకు 12 శాతం రక్తం ఉండాలన్న లక్ష్యంతో వైద్య పరీక్షలు, సేవలు అందించడం ఈ కార్యక్రమ ఉద్దేశం.

### ఇతర ఏరియాల్లో కూడా మహిళోత్సాహం

దాదాపు అన్ని ఏరియాల్లో కూడా మహిళా దినోత్సవ వేడుకలు ఉత్సాహ పూరిత, ఉల్లాస పూరిత వాతావరణంలో జరిగాయి. 3 రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో వివిధ రకాల క్రీడా పోటీలు, విచిత్ర వేషధారణ పోటీలు, ఉపన్యాస పోటీలు, సరదా క్రీడలు, పాటలు, ముగ్గుల పోటీల వంటివి దాదాపు అన్నిచోట్లా నిర్వహించి మహిళలకు బహుమతులు అందజేశారు. వివిధ ఏరియాల్లో స్థానిక మహిళా ప్రభుత్వాధికారులు, లెక్చరర్లు, జడ్జీలను వక్తలుగా ఆహ్వానించి వారి ద్వారా మహిళా చైతన్యోపసాలు ఇప్పించారు.

### ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం

మహిళా దినోత్సవం సందర్భంగా దాదాపు అన్ని ఏరియాల్లో ఉత్తమ మహిళా ఉద్యోగినులను సన్మానించారు. సింగరేణి దినోత్సవంనాడు ఉత్తమ సింగరేణీయులను సన్మానిస్తున్నారు. మహిళా దినోత్సవం నాడు ఉత్తమ మహిళా ఉద్యోగినులను సన్మానించడం మణుగూరు నుంచి ప్రారంభమైన ఒక వినూత్న సంప్రదాయం.

సేవా అధ్యక్షురాళ్ల నేతృత్వంలో అన్ని ఏరియాల్లోనూ మహిళా దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు.

మణుగూరులో శ్రీమతి విజయలక్ష్మి రమేష్ కుమార్, ఇల్లందులో శ్రీమతి సురేఖ మంత్రి, కొత్తగూడెం, కార్పొరేట్‌లో శ్రీమతి సత్యభాను కృష్ణయ్య, శ్రీమతి జరీనా జియా ఉద్దీన్ రామగుండం-1లో శ్రీమతి లక్ష్మి మనోహరరావు, రామగుండం -2లో శ్రీమతి వసుధా రాజేందర్‌రెడ్డి రామగుండం -3లో శ్రీమతి కళావతీ వెంకటేశ్వరరావు, మందమర్రిలో శ్రీమతి లీజా ఆంథోనీ రాజా, శ్రీరాంపూర్‌లో శ్రీమతి సుజిని సుగుణాకర్‌రెడ్డి, బెల్లంపల్లిలో శ్రీమతి అరుణారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

**కొత్తగూడెంలో ముగింపు వేడుకలు :** మహిళా దినోత్సవ ముగింపు వేడుకలు" మార్చి 11వ తేదీన కొత్తగూడెంలోని సి.ఇ.ఆర్ క్లబ్ అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథి "సేవా" అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు "సింగరేణి తల్లి" చిత్రానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో పిల్లలను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత తల్లిపై ఉంటుందని, పిల్లలకు తల్లే మొదటి గురువు అని అన్నారు టీ.వీ., కంప్యూటర్, సెల్ ఫోన్ సంస్కృతికి భిన్నంగా మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను నేటి యువతకు తెలియచేసే బాధ్యతను ప్రధానంగా తల్లే తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అలాగే నేటి మహిళ ప్రగతిని సాధించాలంటే ఆత్మ విశ్వాసంతో పాటు, ధైర్యం కూడా చూపాలన్నారు.

కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి సత్యభామ కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ "సింగరేణి సేవా సమితి", "సేవా" లాంటి సంస్థల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికై అనేక స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా బ్యాంకుల ద్వారా ఋణాలను ఇప్పిస్తోందని అన్నారు. సింగరేణి మహిళా కళాశాల లెక్చరర్ డా. కె.ఎస్. ఇందిర గారు మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి సాధించడంలో విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగస్థులైన మహిళలకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, ప్రస్తుతం మహిళలు అనేక రంగాలలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ జె.వి. దత్తాత్రేయులు గారు మాట్లాడుతూ చదువుకునే విషయంలో ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా ఉన్నత చదువులకు వెళ్ళే అవకాశం కల్పించాలన్నారు. సేవా ఆవిర్భావం తర్వాత సింగరేణి కుటుంబాలలో చాలా చక్కని ప్రగతి కనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా మహిళా కళాశాల లెక్చరర్ డా॥ కె.యస్. ఇందిరా, డా॥ ఝన్సీలక్ష్మి

అడ్వకేట్ కుమారి అడపాల పార్వతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పురుషులకంటే ఎక్కువగా మహిళలకే అనేక చట్టాలను కల్పించిందని, అలాంటి చట్టాల పట్ల అవగాహన కల్పించే దిశగా "సేవా" కృషిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కార్పోరేట్ మరియు కొత్తగూడెం ఏరియాల సేవా సభ్యులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.



ఖాదీ గ్రామోద్యోగ్ సబ్సిడీతో స్వయం ఉపాధి యూనిట్ స్థాపనకు ఋణం స్వీకరిస్తున్న ఒక వికలాంగుడు



భూపాలపల్లిలో మహిళా ప్రముఖుల విచిత్ర వేషాధారణలో మహిళలు

# ఏరియాల్లో కార్యక్రమాలు

## ఆర్మీ, పోలీస్ శిక్షణా శిబిరాన్ని సందర్శించిన జనరల్ మేనేజర్ (వెల్ఫేర్)



కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ మరియు పోలీస్ శిక్షణా శిబిరాన్ని మార్చి 31 వ తేదీ సాయంత్రం జనరల్ మేనేజర్ (వెల్ఫేర్) శ్రీ జి. అయిలయ్య గారు సందర్శించారు. ఈ శిక్షణా శిబిరంలో మొత్తం 30 మంది యువకులు శిక్షణ పొందుతున్నారు. వీరిలో 15 మంది సింగరేణి కార్మికుల పిల్లలు, 10 మాజీ కార్మికుల పిల్లలు, ఐదుగురు స్థానికుల పిల్లలు ఉన్నారు.

గతంలో సింగరేణి సేవా సమితి ద్వారా కేవలం ఒక నెల మాత్రమే శిక్షణా కార్యక్రమం ఉండేదని ఇప్పుడు మూడు నెలలపాటు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఇస్తున్న ఈ శిక్షణా కార్యక్రమంలో ఒక నెల రోజుల పాటు కంపెనీ స్విమ్మింగ్ పూల్స్‌లో రోజు ఒక గంట పాటు స్విమ్మింగ్‌లో శిక్షణ కూడా ఇప్పించనున్నట్లు ఆయన తెలిపారు. శారీరక శిక్షణతో పాటు వ్రాత పరీక్షకు కూడా శిక్షణ ఇప్పించనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే ఆర్మీ, పోలీస్ ర్యాలీలలో ఎక్కువ మంది యువకులు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శిక్షణలో పాల్గొంటున్న యువకులకు గుడ్డు, అరటిపండు, రొట్టెలను ఆయన అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి క్రీడాధికారి శ్రీ జె. రాజకొమరయ్య, పి.ఆర్. అసిస్టెంట్ శ్రీ కె.వి. రమణ, సింగరేణి సేవాసమితి కొ-ఆర్డినేటర్ మరియు కోచ్ శ్రీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.



మణుగూరు ఏరియాలోగల ప్రాజెక్ట్ ప్రభావిత కొత్త కొండాపురం గ్రామంలో కంపెనీ నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను శ్రీ బి. రమేష్‌కుమార్, సి.జి.యం. ప్రారంభిస్తున్న దృశ్యం



ప్రపంచ ఆలోచన దినోత్సవ సందర్భంగా భూపాలపల్లిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహించిన భారీ ర్యాలీని ప్రారంభిస్తున్న జి.యం. శ్రీ డి. రాములు



రామగుండం-3 ఏరియాలో నిరుద్యోగులైన యువతుల కోసం సాఫ్ట్‌టాయ్స్ మేకింగ్ వృత్తి శిక్షణ కోర్స్‌ను సేవ అధ్యక్షురాలు శ్రీమతి సి.హెచ్. కళావతి వెంకటేశ్వరరావు మార్చి 23న ప్రారంభించారు. దీనిలో 20 మంది శిక్షణ పొందుతున్నారు.



ఆర్.జి.-1లో నడుస్తున్న మహిళా అక్షర కేంద్రాలను వయోజన విద్య స్టేట్ రిసోర్స్ సెంటర్ అధికారులు సందర్శించి మన మహిళలను అభినందిస్తున్న దృశ్యం

# సింగరేణి క్రీడా రంగం

| 2007-08 సంవత్సరంలో సింగరేణి కంపెనీ వ్యాప్తంగా నిర్వహించిన క్రీడా పోటీల వివరాలు | | | | |
|---|---|---|---|---|
| **క్ర.సంఖ్య** | **ఏ క్రీడ** | **ఎక్కడ నిర్వహించారు** | **ఎప్పుడు** | **విన్నర్స్** |
| 01. | **బాల్ బ్యాడ్మింటన్** | భూపాలపల్లి ఏరియా | ఏప్రిల్ 12, 13, 2008 | **కొత్తగూడెం రీజియన్** |
| 02. | **క్రికెట్** | రామగుండం-3 ఏరియా | ఫిబ్రవరి 23 నుండి 25,2008వరకు | **రామగుండం రీజియన్** |
| 03. | **క్యారమ్స్** | రామగుండం-2 ఏరియా | నవంబర్ 23 మరియు 24,2007 | **రామగుండం రీజియన్** |
| 04. | **చెస్** | రామగుండం-2 ఏరియా | నవంబర్ 23 మరియు 24,2007 | **రామగుండం రీజియన్** |
| 05. | **షటిల్ బ్యాడ్మింటన్** | బెల్లంపల్లి ఏరియా | డిసెంబర్ 14 మరియు 15,2007 | **బెల్లంపల్లి రీజియన్** |
| 06. | **టేబుల్ టెన్నిస్** | బెల్లంపల్లి ఏరియా | డిసెంబర్ 14 మరియు 15,2007 | **కొత్తగూడెం రీజియన్** |
| 07. | **లాన్ టెన్నిస్** | మణుగూరు ఏరియా | మార్చి 1 మరియు 2,2007 | **కొత్తగూడెం రీజియన్** |
| 08. | **ఫుట్ బాల్** | ఇల్లెందు ఏరియా | అక్టోబర్ 30 మరియు 31,2007 | **బెల్లంపల్లి రీజియన్** |
| 09. | **హాకీ** | కార్పోరేట్ ఏరియా | ఫిబ్రవరి 17 మరియు 18,2008 | **బెల్లంపల్లి రీజియన్** |
| 10. | **కబడ్డీ** | భూపాలపల్లి ఏరియా | ఫిబ్రవరి 2 మరియు 3,2008 | **రామగుండం రీజియన్** |
| 11. | **వాలీబాల్** | మందమర్రి ఏరియా | సెప్టెంబర్ 16 మరియు 17,2007 | **కొత్తగూడెం రీజియన్** |
| 12. | **బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్** | రామగుండం-1 ఏరియా | మార్చి 7 మరియు 8,2008 | **వ్యక్తిగత బహుమతులు** |
| 13. | **కల్చరల్** | శ్రీరాంపూర్ ఏరియా | జనవరి 27 మరియు 28, 2008 | **వ్యక్తిగత బహుమతులు** |
| **2007-08 ఆర్థిక సంవత్సరానికై సింగరేణి సంస్థలో కంపెనీ వ్యాప్తంగా క్రీడల నిర్వహణకై రూ.50 లక్షల రూపాయల బడ్జెట్ ను కేటాయించింది.** | | | | |





*రామగుండం-1లో మార్చి నెల మొదటి వారంలో 21వ కంపెనీ స్థాయి బాడీ బిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. విజేతలకు ఆర్.జి.-1 ఏరియా చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎ. మనోహర్‌రావు బహుమతులు అందజేశారు. చిత్రంలో ఇంకా శ్రీ కె.ఎస్.వి. రంగప్రసాదరావు (డి.జి.యం. పర్సనల్), శ్రీ మల్లిఖార్జునరావు (ఎస్.ఓ.టు. సి.జి.యం.), శ్రీ రాజకొమరయ్య, స్పోర్ట్స్ ఆఫీసర్ తదితరులు*





*మణుగూరులో మార్చి నెల మొదటి వారంలో 22వ కంపెనీ స్థాయి లాన్‌టెన్నిస్ పోటీలు ఘనంగా నిర్వహించారు. జట్లను పరిచయం చేసుకొని లాన్ టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న శ్రీ బి. రమేష్‌కుమార్, సి.జి.యం., మణుగూరు. చిత్రంలో శ్రీ చంద్రమౌళి డి.జి.యం. పర్సనల్ శ్రీ నామ వెంకటేశ్వరరావు గుర్తింపు కార్మిక సంఘం నాయకులు తదితరులు*



# ఈ రోడ్డు ప్రమాదాలు నివారించలేమా?

## నిత్యం ప్రమాదాలు ప్రాణాలు కోల్పోతున్న ఉద్యోగులు



**రాష్ట్రంలోనే కాక మన సింగరేణి ప్రాంతంలో కూడా రోడ్డు ప్రమాదాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఏటా వందలాది మంది సింగరేణీయుల తమ ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో ప్రాణాపాయం లేకుండా పనిచేస్తున్న మన సింగరేణీయులు బయటి ప్రపంచంలో మాత్రం రోడ్డు ప్రమాదాలకు గురై అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యకరం, శోచనీయం.**

గత ఏడాది సింగరేణి ప్రాంతంలో దాదాపు 100 మందికి పైగా ఉద్యోగులు, ఇతరులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని అంచనా. వీరిలో చాలా మంది ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తూ మృతి చెందారు. ప్రమాదాల్లో చాలావరకు పొద్దుపోయాక లేక రాత్రి పూట జరిగినవే అధికం. ప్రమాదాలకు కారణాలు ఏమైనప్పటికీ కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు ఇలా హఠాన్మరణానికి గురవడంతో సదరు కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నాయి. సంపాదించే వ్యక్తి కుటుంబం నుంచి వెళ్ళిపోవడంతో వారి పిల్లలు చదువుల్ని ఆపేయడం లేదా సంపాదన మార్గంలో పడటం, పెళ్ళికావాల్సిన ఆడపిల్లలకు ఇబ్బందులు ఎదురవడం ఇలా అనేక సమస్యలు. ఆ క్షణం వరకు కొండంత అండగా ఉన్న వ్యక్తి ఆమరుక్షణమే తమకు లేదు అన్న కఠినమైన నిజం ఆకుటుంబాలకు శాపంగా మారుతోంది. క్షణకాలంలో జరిగిన ప్రమాదం నిండు నూరేళ్ల జీవితాన్ని వారి భార్యా పిల్లల బతుకుల్ని మోడు బారేలా చేస్తుంది. కొన్ని రకాల జాగ్రత్తలు, కొంత ఓర్పు, కలిగి ఉంటే బహుశా ఇటువంటి ప్రమాదాలు అసలు జరగకపోయేవేమో అన్పిస్తోంది.

జరిగిన వాటిని పరిశీలిస్తే వీటిలో ఇతరుల తప్పిదాల వల్ల జరిగినవీ, స్వంత తప్పిదాల వల్ల జరిగినవీ అధికంగా ఉన్నాయని తెలుస్తోంది.

### పెళ్ళికి పోయి వస్తూ 5గురు మృతి

గత 2 ఏళ్ళలో అత్యంత దురదృష్టకరమైన దుర్ఘటన ఇది. మందమర్రి ఏరియా ఎం.కె.4లో పనిచేస్తున్న అండర్ మేనేజర్ పుష్పరాజ్ పాఠక్, మరో 4 గురు సర్దార్లు కల్సి వరంగల్‌లో జరిగిన తోటి అధికారి ఇంట్లో పెళ్ళికి సుమో వాహనంలో వెళ్లారు. పెళ్లి అయినాక తిరిగి వస్తుండగా సుల్తానాబాద్ వద్ద గల సుక్లాన్‌పల్లి సమీపంలో వారి వాహనం అతివేగం వలన అదుపు తప్పి, పల్టీలు కొట్టి చెట్టుకు ఢీకుంది. ఈ ఘోరా ప్రమాదంలో మొత్తం ఐదుగురూ మృతి చెందారు. డ్రైవర్ పరారయ్యాడు. ఇది సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జరిగింది. వేగంగా బండి నడుపుతున్న డ్రైవరును పై 5 గురిలో ఎవరైనా గట్టిగా మందలించి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదేమో?

### రోడ్డుపై గొడవ - ప్రాణాలు తీసింది

బెల్లంపల్లి ఏరియా గోలేటి-1 ఇంక్లైనులో పనిచేసే మొలంగూరి శంకర్ సంతకు పోయి కూరగాయలు తీసుకొని తిరిగి బండిపై వస్తుండగా, బండిని ఢీకొన్న ఒక సైకిలిస్టుతో గొడవ జరిగింది. గొడవ నడుస్తుండగానే ఆదారిలో అతివేగంగా వస్తున్న లారీ ఒకటి ఢీకొనడంతో శంకర్ ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. రోడ్డుపై బాతాఖానీలు గొడవలు అవసరమా?

### దున్నపోతుల్ని ఢీకొట్టి...

అదే గనిలో పనిచేసే సత్యన్నారాయణ గౌడ్ అనే ఒక కార్మికుడు గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు జరిగిన రోజు సాయంత్రం డ్యూటీ నుంచి ఇంటికి వస్తుండగా బోరుపల్లి గ్రామంలో రోడ్డుపై అడ్డంగా పడుకొని ఉన్న గేదెలు కన్పించక వాటిని ఢీకొట్టాడు. దీంతో బండితో సహా పైకి ఎగిరి రోడ్డు పక్క పడ్డాడు. తలకు గాయాలై మృతి చెందాడు. బోయపల్లి గ్రామంలో ఇదే తరహాలో గతంలో ఐదుగురు కార్మికులు చనిపోయిన సంగతి అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికి ఇతను జాగ్రత్త పడలేక పోయాడు.

### ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని...

భూపాలపల్లిలో గత ఏడాది 7 గురు కార్మికులు రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. వీరిలో అధికులు ద్విచక్రవాహనాలను లారీలు ఢీకొనడం లేదా, పెద్ద వాహనాలు ఢీకొట్టడం వలన మృతి చెందారు. కె.టి.కె-1 ఇంక్లైనులో కోల్‌ఫిల్లరుగా పని చేస్తున్న బంకా సతీష్ ఏప్రియల్ 13న హన్మకొండకు ద్విచక్రవాహనంపై వెళ్ళి తిరిగి వస్తుండగా మరో గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఇతను మృతి చెందాడు. దీన్ని బట్టి అతివేగం ఎటు దారి తీస్తుందో తెలుసుకోవచ్చు.

### రోడ్డుపై అప్రమత్తత లేకపోతే

మనం ఏదన్నా వాహనం కోసం రోడ్డుపై ఎదురు చూస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. భూపాలపల్లిలో ముగ్గురు కార్మికులు, శ్రీరాంపూర్‌లో ఇద్దరు కార్మికులు ఇలాగే చనిపోయారు. శ్రీరాంపూర్‌లో ఆర్.కె.5లో పనిచేసే సత్తయ్య అనే కార్మికుడు రెండవ షిఫ్టు తర్వాత బస్ స్టాపులో వాహనం కోసం వేచి ఉండగా ఒక లారీ వచ్చి ఢీకొనడంతో మృతి చెందాడు.

### ఢీకొట్టిన కేసులే అధికం

రోడ్డుపై వెళ్తున్నపుడు ఎదురుగా వస్తున్న పెద్ద వాహనాలు ఢీకొట్టిన సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారు సింగరేణిలో అధికంగా ఉన్నారు. రామగుండం-2 ఏరియాకు చెందిన ముగ్గురు కార్మికులు ఇలానే చనిపోయాడు. మణుగూరులో పని చేసి ఇటీవలే బెల్లంపల్లి బదిలీ అయిన స్థానిక ప్రముఖుడు, కార్మికుడు శ్రీ శ్యామల రత్నారెడ్డి మొండికుంట వద్ద ఇలాంటి ప్రమాదానికి గురై మరణించాడు. ఆర్.కె. న్యూటెక్ (శ్రీరాంపూర్)లో పనిచేసే రాజేశ్వరరెడ్డి, చిలగాని కుమారస్వామి అనే కార్మికులు డ్యూటీ నుంచి లూనాపై తిరిగి వస్తుండగా వాహనం ఢీకొని మృతి చెందడం జరిగింది.

### రామగుండం-3 లో 10 మంది

రామగుండం-3లో 2007-08లో 10 మంది కార్మికులు రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. ఏప్రియల్ 5న గోదావరి ఖనికి సమీపంలో జరిగిన ప్రమాదంలో అనుమూల సత్యన్నారాయణ; గుంటు రమణారెడ్డి అనే కార్మికులు దుర్మరణం పాలయ్యారు. సెంటినరీ కాలనీ నుంచి ద్విచక్రవాహనంపై గోదావరి ఖని షాపింగుకు వెళ్లిన - వీరు తిరిగి వస్తుండగా, ఒక ట్రిప్పరు లారీ ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. రమణా రెడ్డి తండ్రి జి. మాధవరెడ్డి ఓసీ-2లో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందగా తండ్రి ఉద్యోగం ఇతనికి లభించింది. కుటుంబ బాధ్యతను మోస్తున్న ఇతను మృతి చెందడంతో అతని బార్య, తల్లి, తమ్ముడూ, చెల్లెలు శోకసముద్రంలో మునిగి పోయారు. మరో కార్మికుడు ఎ. సత్యన్నారాయణ ఎక్స్ ఆర్మీమెన్. 2000 సంవత్సరంలో ఇ.పి. ఆపరేటర్‌గా చేరాడు. మంచి వ్యక్తిగా పేరున్న సత్యన్నారాయణ మరణం అందరినీ కలిచివేసింది. వేగం అనేది రెండు పెద్ద కుటుంబాల వారిని అనాధలుగా మార్చివేసింది.

### రోడ్డు ప్రమాదాల్లో అధికారులు కూడా

శ్రీరాంపూర్‌కు చెందిన ఏరియా ఉన్నతాధికారులు శ్రీ జె.సి. సుబ్బయ్య (ఏ.జి.ఎం ఇం అండ్ ఎం) ఆయన భార్య శ్రీమతి ఇందిర, శ్రీ జి. పూర్ణచందు (ఏజిఎం ఫైనాన్స్)లు ఫిబ్రవరి 10న రాత్రి పూట శ్రీరాంపూర్ నుంచి హైద్రాబాద్‌కు కారులో వస్తుండగా హైటెక్ బస్ ఒకటి ఒక లారీని ఓవర్‌టేక్ చేస్తూ అదుపు తప్పి వీరి కారును ఢీకొనడంతో వీరంతా అక్కడికక్కడే మృతి చెందారు. మంచి అధికారులుగా, స్నేహశీలురుగా పేర్గొన్న ఈ మిత్రులిద్దరూ చనిపోవడం అధికారుల్ని శోకంలో ముంచెత్తింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ జాగ్రత్తలు, నిర్ణయాలూ తీసుకోలేమా?

1) రాత్రి పూట స్వంత వాహనాలపై దూర ప్రయాణం చేయకూడదు అని గట్టిగా నిర్ణయం తీసుకోవాలి.
2) అత్యవసర స్థితిలో ప్రయాణం చేయాల్సి వస్తే అతివేగం వద్దని డ్రైవరును అప్రమత్తం చేస్తుండాలి.
3) ద్విచక్రవాహనంపై రాత్రివేళ దూర ప్రయాణాన్ని నిషేధించుకోవాలి.
4) "మద్యం తాగి బండి నడపను" అని గట్టిగా నిర్ణయం తీసుకోవాలి.
5) రాత్రివేళ అత్యవసర స్థితిలో ప్రయాణించాల్సి వస్తే తెల్లని దుస్తులు ధరించాలి. పరిమిత వేగం పోవాలి. పెద్ద వాహనాలకు తప్పక దారి ఇవ్వాలి. డిప్పర్ లైట్ విధిగా వాడాలి.
6) ఏ వాహనాన్ని మలుపు వద్ద ఓవర్ టేక్ చేయవద్దు.
7) ద్విచక్రవాహనాలను 40-50 కిలో మీటర్ల లోపు వేగంతో నడిపితే అది మన కంట్రోల్‌లో ఉంటాయి. వేగం పెరిగితే అదుపు చేయటం కష్టం.
9) హైవేల మీద, దూర ప్రయాణాల్లో ఇతర వాహనాలతో పోటీ పడనే వద్దు. వేగం కన్నా - మన ప్రాణాలు ముఖ్యం అని గుర్తుంచుకోవాలి. వేరే వాహనాన్ని చేజ్ చేసినందుకు ఎవరూ మనకు బహుమతులు ఇవ్వరు. సరికదా ప్రాణాలే పోవచ్చు.
10) డ్రైవరుకు నిద్ర వస్తుంటే గమనించి, వాహనాన్ని నిలిపి వేయమని గట్టిగా చెప్పండి. గంట, రెండు గంటల నిద్ర తర్వాత అతని పరిస్థితిని బట్టి ప్రయాణం కొనసాగించాలి.
11) డ్రైవరును కానీ డ్రైవ్ చేస్తున్న వారిని కాని దాటిపోయే ఇతర వాహనాలతో పోల్చి రెచ్చగొట్టడం లేదా కించపర్చడం చేయవద్దు. చాలా ప్రమాదాలకు ఇదే ప్రధాన కారణం.
12) మీ వాహనానికి బ్రేకులు, హారన్ ఎప్పుడూ కండీషన్‌లో ఉండేలా చూసుకోవాలి. ఇది చిన్న విషయమే అని నిర్లక్ష్యం చేయవద్దు.
13) రోడ్లమీద బస్సులు ఆటోల కోసం వెయిట్ చేస్తున్నప్పుడు వెనక నుంచి లేదా ముందు నుంచి ఏదన్నా వాహనం మీదికి దూసుకొస్తుందేమో గమనిస్తుండాలి.
14) క్రిక్కిరిసిన ఆటోల్లో, సైడు చెక్కలు లేదా కడ్డీల మీద ప్రయాణం అస్సలు చేయవద్దు.
15) లారీలు, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించను అని నిర్ణయించుకోండి.
16) ఆర్టీసీ బస్సులు లేదా దూర ప్రాంతమైతే రైలు ప్రయాణాన్ని ఎంచుకోండి.
17) వందేళ్ల జీవితాన్ని క్షణంలో జరిగే ప్రమాదం హరిస్తుందన్న సత్యం ఎప్పుడూ గుర్తు చేసుకుంటుండాలి.
18) రోడ్డు ప్రమాదాల గురించి తోటి వారిని మీ పిల్లల్ని కూడా అప్రమత్తం చేయాలి.
19) "జరిగేదుంటే ఆగుద్దా" అనే మెట్ట వేదాంతం తప్పు. ప్రమాదాలు నివారించే అవకాశం చాలా వరకు నీ చేతుల్లోనే ఉందని గుర్తించాలి.

**20) నీవెంత జాగ్రత్తగా ఉన్నా ఎదుటివాడు నిద్రలోనో, అజాగ్రత్తగానో ఉంటే ప్రమాదానికి బలై పోతామని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి! అందుకే అనుక్షణం అప్రమత్తం అవసరం.**

# పనిస్థలాలలో, పనివేళలలో సంభవిస్తున్న సహజ మరణాలపై విశ్లేషణ

గత 6 సంవత్సరాలలో సంభవించిన సహజ మరణాలలో 2002లో 12, 2003లో 13, 2004లో 11, 2005లో 12, 2006లో 15, 2007లో 6, మొత్తం 6 సంవత్సరాలలో 69 సహజ మరణాలు సంభవించాయి.

(అ) వయసుల వారీగా సహజ మరణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వయస్సు | 2002 | 2003 | 2004 | 2005 | 2006 | 2007 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 31-40 | 2 | 3 | - | 1 | 2 | 1 | 9 |
| 41-50 | 6 | 6 | 7 | 5 | 6 | 2 | 32 |
| 51-60 | 4 | 4 | 4 | 6 | 7 | 3 | 28 |
| మొత్తం | 12 | 13 | 11 | 12 | 15 | 6 | 69 |

3. పై సమాచారం ఆధారంగా ప్రమాదాల విశ్లేషణ ఈ క్రింది విధంగా ఉన్నది.

**హోదాల వారీగా :**

1. గత 6 సంవత్సరాలలో సంభవించిన 69 సహజ మరణాలలో కోల్ ఫిల్లర్లు 23 శాతం. (16 మంది) ఇది మిగతా క్యాటగిరీలతో పోలిస్తే అత్యధికం.
2. జనరల్ మజ్దూర్లు, ట్రామర్లు మరియు పంప్ ఆపరేటర్ల సహజ మరణాలు వరుసగా 9, 8 మరియు 7. ఇది 13 శాతం.
3. 2006లో అత్యధికంగా 15 సహజ మరణాలు సంభవించాయి. కాని ఇవి 2007లో 6కు తగ్గటం ఆశాజనకం.
4. 2002 నుండి 2007 వరకు సంభవించిన ఈ సహజ మరణాలలో ఇద్దరు సూపర్ వైజర్లు, ఒక అధికారి వున్నారు.
5. 41-50 మధ్య వయస్సు వారిలో 46 శాతం మరణాలు సంభవించగా 51-60 మధ్య వయస్సు వారిలో 40 శాతం, 31-40 మధ్య వయస్సు వారిలో మిగిలిన 14 శాతం సహజ మరణాలు మాత్రమే సంభవించాయి.

**గుండె జబ్బులే ఎక్కువ**

ఈ సహజ మరణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎక్కువ శాతం గుండెకు సంబంధించిన వ్యాధుల మూలంగానే సంభవించినట్లు నిర్ధారణకు రావడమైనది.

పంప్ ఆపరేటర్ల విషయంలో ఎక్కువ శారీరక పని వత్తిడి లేక పోయినప్పటికి గత 6 సంవత్సరాలలో 10 శాతం సహజ మరణాలు ఈ క్యాటగిరీ వారిలో సంభవించడం గమనార్హం.

41-50 మధ్య వయస్కులలో ఈ సహజ మరణాలు ఎక్కువగా సంభవిస్తూ వుండటంతో 40 సంవత్సరాలు దాటిన వారు తమ ఆరోగ్యం పై అత్యంత శ్రద్ధ వహిస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలుసుకోవాలి. ★

## 2007లో తగ్గుముఖం

గత సంవత్సరాలతో పోలిస్తే 2007లో సహజ మరణాలు కొంతవరకు తగ్గుముఖం పట్టాయి. చక్కని పని వాతావరణానికి, పని సంస్కృతికి, ఆరోగ్యం పట్ల పెరుగుతున్న అవగాహనకు, తీసుకుంటున్న జాగ్రత్తకు ఇది మంచి సూచిక. వ్యాయామం, యోగాతోపాటు డాక్టర్లు ఇచ్చే సలహాలు పాటిస్తూ మంచి ఆహార నియామాలు అలవర్చుకుంటే ఈ అకాల మరణాలు పూర్తిగానే అరికట్టవచ్చు. ★



# భూ భ్రమణం

## ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో సగం - చైనలో

చైనాలో బొగ్గు ఉత్పత్తి, డిమాండ్ ఏటా 12 నుండి 13 శాతం పెరుగుదలతో ముందుకు పోతున్నాయి. 2007-08లో చైనా 2.7 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. ఇది ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో సగం అయినాసరే అక్కడ ఇంకా బొగ్గుకి డిమాండ్ పెరుగుతూనే ఉంది.

-కోల్ ఇన్‌సైట్

## టాటా పవర్‌కు ప్రపంచబ్యాంకు అప్పు

గుజరాత్‌లోని ముంద్రా వద్ద టాటా పవర్ సంస్థ నిర్మించ తలపెట్టిన 4000 మెగావాట్ల కోల్-ఫైర్ మెగా పవర్ ప్లాంటుకు ప్రపంచ బ్యాంకు అనుబంధ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పోరేషన్ (ఐ.ఎఫ్.సి) 16,000 కోట్ల రూపాయలు ఫైనాన్స్ చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు స్థానిక పర్యావరణ రక్షణ ఉద్యమకారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కూడా ఈ నిర్ణయం తీసుకొన్నారని రేడియో ఆస్ట్రేలియా కథనం. ఇది ప్రారంభమయితే పశ్చిమ, ఉత్తర భారతదేశంలో అతి చౌకధరకు విద్యుత్తు విస్తారంగా లభ్యమౌతుందనీ, అందుబాటులో ఉన్న మంచి టెక్నాలజీని వాడుతూ పర్యావరణానికి హాని కల్గించని విధంగా ఈ ప్లాంటు నిర్మించనున్నారనీ, ఇది విజయవంతమైతే మరిన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శప్రాయం కాగలదని ఐ.ఎప్.సికి చెందిన రాషద్ కాల్డనీ అన్నారు.

- రేడియో ఆస్ట్రేలియా

## కోల్‌గ్రేడుల సంఖ్య పెంపుదలకు కేంద్రానికి కోలిండియా వినతి

ప్రస్తుతం అమలులో ఉన్న 7 బొగ్గు గ్రేడులు (ఏ నుంచి జి) సంఖ్యను 20 వరకూ పెంచుకొనేందుకు అంగీకరించాలని కోలిండియా సంస్థ కేంద్రాన్ని కోరింది. ప్రస్తుతం 'ఏ' నుండి 'జి' వరకూగల గ్రేడుల్లో ఒక్కో గ్రేడు పరిధిలో యూజ్‌ఫుల్ హీట్ వాల్యూ (యు.హెచ్.వి.) ఫర్ కిలో కాలరీస్ పర్ కేజీ 100 నుంచి 800 అంతరం మధ్య ఉంది. దీని వలన అంత ప్రయోజనం ఉండటం లేదనీ, ఈ గ్రేడుల మధ్య అంతరంలో మరికొన్ని కొత్త గ్రేడులను పెంచుకొనేందుకు అనుమతించాలని కోలిండియా కోరింది. అనుమతులు లభిస్తే బొగ్గు గ్రేడులు 7 నుండి 20 వరకూ పెరిగే అవకాశం ఉంది.

## భూగర్భ గనుల నుంచి బొగ్గు తవ్వకానికి చైనా మెషనరీకి అవకాశం :

దేశంలో రానున్న కాలంలో కోలిండియాతో పాటు ఇతర కంపెనీలు కూడా భూగర్భ గనుల నుంచి అధికోత్పత్తిని సాధించాలని నిర్ణయించాయి. అయితే దేశీయంగా తయారవుతున్న మెషీనరీ ఈ అధికోత్పత్తికి సరిపడిన స్థాయిలో లేదని భావించడంతో విదేశాలనుంచి మెషినరీ దిగుమతి చేసుకోవాలని యోచిస్తున్నారు. చైనాకు చెందిన కంపెనీలు మన మైనింగ్ అవసరాలకు తగినట్లు యంత్రాలు రూపొందించడం లేదా అవసరానికి తగినట్లు మార్పులు చేయడానికి సంసిద్ధంగా ఉండటంతో మన దేశం చైనా యంత్రాలపై ఆసక్తి చూపిస్తోంది. ఇప్పటికే చైనాకు చెందిన కోడ్కో, జిన్సువా (కోల్ మైనింగ్ మెషినరీ కంపెనీలు) బిసిసిఎల్‌కు చెందిన మూనిధి ప్రాజెక్టు కోసం బిడ్స్ సమర్పించాయి.

## బ్రిటన్‌లో బొగ్గుగనులు - సమ్మెల నుంచి ఉత్పత్తి వైపుకు

బ్రిటన్‌లో సమ్మెల ఫలితంగా దాదాపు 1984 నుంచీ మూతపడి వున్న బొగ్గు గనుల్లో కొన్నింటిని దేశ అవసరాల రీత్యా మళ్ళీ తెరుస్తున్నారు. కార్మికుల్ని కూడా చేర్చుకొంటున్నారు.

బ్రిటన్‌లో ఏడాదికి బొగ్గు వినియోగం 60 మిలియన్ టన్నుల వరకూ ఉంటుంది. దీనిలో 17 మిలియన్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అవుతుండగా మిగతాది దిగుమతి చేసుకొంటున్నారు. ఇక్కడ దాదాపు 12 బొగ్గు కంపెనీలుండగా వీటిలో యు.కె.కోల్ అనే సంస్థ అతిపెద్దది ఏడాదికి ఇది 81 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తోంది.

- ద కోల్ అథారిటీ

## 229 బొగ్గు బ్లాకుల కేటాయింపు

దేశంలో రానున్న కాలంలోని బొగ్గు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలకు, ఇతరులకు వారికీ కలిపి మొత్తం 229 బ్లాకులను కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ బ్లాకుల్లో దాదాపు 50 బిలియను టన్నుల బొగ్గు ఉండవచ్చని అంచనా! అయితే ఈ 229 బ్లాకుల్లో కూడా పూర్తిస్థాయి ఎక్స్‌ప్లోరేషన్ ఏమీ జరగలేదు. సంబంధిత బ్లాకు యజమానులే పూర్తిస్థాయి సర్వే, నిల్వల నిర్ధారింపు చేసుకోవాల్సి ఉంటుంది.

## బొగ్గు నుంచి ఆయిల్ ఉత్పత్తికి - రిలయన్స్‌తో కోలిండియా జాయింట్ వెంచర్

రిలయన్సు ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ కోల్-టు-లిక్విడ్ (సి.టి.ఎల్) ప్రాజెక్టు కోసం కోలిండియాతో ఒక జాయింట్ వెంచర్ కోసం ప్రతిపాదిస్తోంది. ఇదే వాస్తవ రూపం దాలిస్తే రోజుకి బొగ్గు నుంచి 80,000 బారెల్స్ ఆయిల్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉంది.

## కోలిండియా సంగతులు

- కోలిండియాలో మొత్తం 8 కంపెనీలుండగా వీటిలో ఇ.సి.ఎల్ (ఈస్టర్న్‌కోల్ ఫీల్డ్స్) ఎన్.ఇ.సి (నార్త్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్) మినహా మిగిలిన 6 కంపెనీలు 2007-08లో వార్షిక లక్ష్యాలు సాధించాయి.
- కోలిండియా 379.49 మిలియన్ టన్నుల బొగ్గును 2007-08లో ఉత్పత్తి చేసింది. ఇది గత ఏడాది ఉత్పత్తి 360.91 మిలియన్ టన్నుల కన్నా 5.15 శాతం అధికం
- కోలిండియా భూగర్భ గనుల నుంచి గత ఏడాది సాధించిన ఉత్పత్తి 43.54 మిలియన్ టన్నులు. 2008-09లో దీన్ని 49. మిలియన్ టన్నులకు పెంచనున్నారు.
- భారతదేశంలో పవర్‌సెక్టార్‌లో కోల్ డిమాండ్ 2008-2012 నాటికి 10 శాతం పెరగవచ్చని ఇండస్ట్రీ రిసెర్చ్ ఫర్మ్ RNCOS ఒక నివేదికలో పేర్కొంది.

❖






1965 జూలై 13న గోదావరి నదిపై భద్రాచలం బ్రిడ్జిని ప్రారంభించడానికి నాటి రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ విచ్చేశారు. భద్రాచలం ఏజన్సీ ప్రాంతాన్ని కొత్తగూడెం డివిజన్‌కు కలపడమే కాకుండా మధ్యప్రదేశ్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి నదిపై తొలి వారధిగా ఈ బ్రిడ్జి ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రారంభోత్సవం అనంతరం కొత్తగూడెంలోని మన గెస్ట్ హౌస్‌లో రాష్ట్రపతి విశ్రమించారు. అప్పడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాటి మన మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.కె. నర్గొండ్కర్‌ను, ఇతర అధికారులను రాష్ట్రపతికి పరిచయం చేస్తున్న దృశ్యం. భద్రాచలం బ్రిడ్జిపై తొలిసారిగా ఆనందోత్సాహలతో నడిచి వెళ్తున్న ప్రజలను పక్క చిత్రంలో చూడవచ్చు.




బొగ్గుగనుల సంక్షేమ సంస్థ వారి ఆరవ భారతదర్శన్ యాత్రలో పాల్గొన్న మన సింగరేణి కాలరీస్ కార్మికులు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నాటి భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్‌ను కలిసిన సందర్భంగా కార్మికుల్ని పరిచయం చేస్తున్న దృశ్యం. ఈ ఫోటో 1965 జూలై 1వ తేది సింగరేణి వార్తలు పత్రికలో ప్రచురించబడింది.

పై యాత్రలో పాల్గొన్న కార్మికులు ఎవరైన సరే తాము రిటైర్ అయినప్పటికి వారి అనుభవాలను మాకు పంపించగలరు. వీటిని తరువాతి సంచికలో ప్రచురించగలం



1963 ప్రాంతంలో రామగుండం రైల్వేస్టేషన్ నుంచి గోదావరిఖని గనుల వరకు బొగ్గు రవాణాకు రైలు మార్గం నిర్మించారు. ఈ మార్గంలో నిర్మిస్తున్న ఒక వంతెనపై ఆర్.సి.సి. స్లాబ్ వేస్తున్న దృశ్యం



ఈ కొత్తరైలు మార్గంపై మొదటిసారిగా ప్రయాణిస్తున్న రైల్వే ఇంజన్‌కు స్వాగతం చెబుతున్న కార్మికులు, రైల్వే కూలీలు

# రూ. 3.62 కోట్లతో 3.386 మందికి సూపర్‌స్పెషాలిటీ వైద్యం

**సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది. ముఖ్యంగా కార్మికులు, వారి కుటుంబీకుల వైద్య ఆరోగ్యసేవలో ఎంతో కృషి చేస్తోంది. కంపెనీ ఆసుపత్రులలో అందించే వైద్యంతోపాటు కొన్ని సీరియస్ కేసులకు హైద్రాబాద్‌లో గుర్తింపబడిన ప్రముఖ, కార్పోరేట్ ఆసుపత్రులద్వారా వైద్యసేవలను అందిస్తోంది.**


గుండె జబ్బులు, మూత్రపిండాలు ఉదర సంబంధ వ్యాధులు మొదలైన 26 రకాల తీవ్రస్థాయి జబ్బులతో బాధపడుతున్న ఉద్యోగులను హైద్రాబాద్‌లోని నిమ్స్‌తోపాటు ఇతర ప్రముఖ ఆసుపత్రుల్లో చేర్పించి వైద్యసేవలు అందించడం జరుగుతోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మంది మృత్యు ముఖం నుంచి బయటపడి కంపెనీ వైద్య సేవలను వేనోళ్ల పొగిడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా మన సంస్థ నుంచి గుండె, మూత్రపిండాల వ్యాధులకు సంబంధించి ఎక్కువమంది హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం వస్తున్నారని తెల్సింది. వ్యాధులను తొలిదశలోనే గుర్తించకపోవడం, గుర్తించినాసరే సరైన వైద్యం తీసుకోకపోవడం దీనికి ప్రధాన కారణమని నిమ్స్ వైద్యులు అంటున్నారు. సూపర్ స్టెషాలిటీ వైద్యం కోసం గత 3 ఏళ్ళ కాలంగా కంపెనీ తీసుకొన్న శ్రద్ధను ఈ క్రింది పట్టిక ద్వారా గమనించ వచ్చు.

| సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు | 2005 | 2006 | 2007 |
|---|---|---|---|
| సూపర్ స్పెషాలిటీ వైద్యం పొందిన వారి సంఖ్య | 3365 | 3135 | 3386 |
| అయిన ఖర్చు (రూపాయలు) | 315 లక్షలు | 320 లక్షలు | 362 లక్షలు |
| పై వారిలో నిమ్స్‌కి రిఫర్ చేయబడినవారు | 1406 | 1543 | 1977 |
| అయిన ఖర్చు (రూపాయలు) | 297 లక్షలు | 313 లక్షలు | 232 లక్షలు |

## ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

*రక్తపోటు, షుగర్ వ్యాధులతో వైద్యం పొందుతున్నవారు మందులు వాడటంలో, వైద్యసేవలు పొందడంలో నిర్లక్ష్యం చేయకూడదు. ఇలా చేస్తే వ్యాధులు ముదిరి కోలుకొనే అవకాశం ఉండదు. చివరి దశలో వ్యాధి ముదిరాక సూపర్ స్పెషలిటీ వైద్యం ఆశించిన ఫలితం ఉండదు. కనుక ముందస్తు జాగ్రత్త చాలా అవసరం. ఇక ఉద్యోగుల ఆరోగ్యం కోసం కంపెనీ స్థాయిలో కూడా చక్కని వైద్యసేవలు అందిస్తున్నాం. 2007లో 577 లక్షల రూపాయలు వైద్య సేవలకై వెచ్చించాం అలాగే 2006లో 521 లక్షలు, 2005 587 లక్షలు వైద్యకోసం వెచ్చించడం జరిగింది. కార్మికుల వైద్య సేవలను కంపెనీ ఎంత ఖర్చుచేయడానికైనా సిద్ధమే కానీ దీనికన్నా కార్మికులు, వారి కుటుంబీకులు ఆరోగ్యంగా జీవనం గడపడమే ప్రధానమన్న విషయం వైద్య శాఖ గుర్తిస్తోంది. కాబట్టే వివిధ రకాల జబ్బులపైన, ఆరోగ్యపు అలవాట్లపైన ఏరియా స్థాయిల్లో చైతన్య పరిచే కార్యక్రమాలు అనేకం తీసుకొంటున్నాం.*

**- శ్రీ డా॥ కె. ముకుందరావు** చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్



# మణుగూరులో 6 వేల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు

**● 50 మంది వైద్యులతో వైద్యసేవలు ● రూ. 1.5 లక్షల మందుల పంపిణీ ● ఫిబ్రవరి 3న హైద్రాబాద్‌కు చెందిన నిమ్స్ ఆసుపత్రితో కలిసి సింగరేణి సంస్థ మణుగూరులో ఒక మెగా మెడికల్ క్యాంపు నిర్వహించింది.**



ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మణుగూరు ఏరియా సి.జి.యం. శ్రీ బి. రమేశ్ కుమార్ మాట్లాడుతూ 'ప్రతి నెల చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల నిమిత్తమై మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికి పరిసర గ్రామ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒక మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని సంకల్పించి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు మాట్లాడుతూ అన్ని సంపదల్లో కెల్లా ఆరోగ్య సంపద ముఖ్యమని, ఈ ఉచిత వైద్యశిబిరం ద్వార ఆరోగ్యం మీ ఇంటి ముందుకు వచ్చి తలుపు తట్టిందని, మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

సేవాభావంతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి నిమ్స్ ఆర్.యం.ఓ (అడ్మినిస్ట్రేటర్) డా. శ్రీ బి. శేషాద్రి, ఆధ్వర్యంలో 17 మంది సూపర్ స్పెషాలిటి వైద్యబృందం తమ వంతు సహకారాన్ని అందించారు.

ఈ వైద్య శిబిరంలో సేవల్ని అందించటానికి హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ నుండి ఆర్.యం.ఓ (అడ్మినిస్ట్రేటర్) డా. శ్రీ బి. శేషాద్రి, ఆద్వర్యంలో 17 మంది సూపర్ స్పెషాలిటి వైద్య బృందం మరియు వరంగల్ నుండి వచ్చిన కంటి సూపర్ స్పెషాలిటి వైద్య నిపుణుల బృందంతో పాటు సింగరేణికి చెందిన 30 మంది వైద్య నిపుణులు ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో తమ సేవలను అందించారు.



మణుగూరు బ్రాంచి గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ AITUC మరియు సింగరేణి కాలరీస్ ఆఫీసర్స్ అసోషియేషన్ (CMOAI) సంయుక్త ఆధ్వర్యంలో శిబిరానికి విచ్చేసిన వేలాది మందికి పులిహోర ప్యాకెట్లు అందచేసి తమ వితరణను చాటుకున్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం. సాయంత్రం 5.00 గంటలకు డి.జి.యం (పర్సనల్) శ్రీ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో నిమ్స్ డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నిమ్స్ కార్డియలజి డాక్టర్ శ్రీ రాజశేఖర్, మాట్లాడుతూ సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంతో మేము ఎంతో ఉత్తేజితులయ్యి స్ఫూర్తి పొందామని అన్నారు. పేద ప్రజల ఇంటి ముందుకు వచ్చిన వైద్యంగా ఈ శిబిరాన్ని అభివర్ణించవచ్చు అన్నారు.



అదేవిధంగా నిమ్స్ నెఫ్రాలజి డాక్టర్ శ్రీ భూషన్ రాజు నిమ్స్ హాస్పిటల్ ఆర్.యం.ఓ (అడ్మినిస్ట్రేటర్) డా. శ్రీ బి. శేషాద్రి, మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం పేద ప్రజల కొరకు నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం నిస్వార్థ సేవాభావానికి నిదర్శనమని, ఇది అందరికీ ఆదర్శం కావాలని అభిలాశించారు.

ఉచిత వైద్య శిబిరం కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎ.జి.యం. శ్రీ యం.యస్. వెంకట్రామయ్య వైద్య శిబిరం విజయవంతం చేయటానికి తమ వంతు సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సామాజిక బాధ్యతతో అనేక కార్యక్రమాలు



"సింగరేణి సంస్థ తమ సంస్థ అభివృద్ధితోపాటు సమీప ప్రాంతాల, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల అభివృద్ధికి కూడ సామాజిక బాధ్యతతో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మణుగూరు ఏరియా గతం నుంచి ఇటువంటి కార్యక్రమాలలో ముందు నిలుస్తోంది. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతూ సింగరేణి ద్వారా ప్రజలకు మరింత మేలు కలిగే విధంగా సేవలందించగలమని తెలియజేస్తున్నాను. హైదరాబాద్ స్థాయిలో లభించే వైద్యాన్ని మణుగూరులో అందుబాటులోకి తేవడం దీనికో ఉదాహరణ."

**- శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్స్**

# నిమ్స్ సింగరేణి ఆరోగ్యమిత్ర వాహనం ప్రారంభం



**మన సింగరేణి సంస్థ తమ కార్మికులు వారి కుటుంబీకులకే కాక సమీప మరియు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలు కూడ ఉచిత వైద్యసేవలు అందిస్తూ తన సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తోంది. అనేక మెగా మెడికల్ క్యాంపుల నిర్వహణతోపాటు ఇటీవల నిమ్స్ (హైదరాబాద్) వారికి ఒక మెడికల్ యూనిట్ వాహనాన్ని గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవల కోసం బహూకరించింది.**



హైద్రాబాద్‌లోని NIMS నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందించడం కోసం వారి విజ్ఞప్తి మేరకు మన సంస్థ ఒక మెడికల్ యూనిట్‌ను బహూకరించింది. ఈ బహుకరణ కార్యక్రమం నిమ్స్ ఆవరణలో ఏప్రిల్ 11న జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మన చైర్మన్ అండ్ ఎం డి. శ్రీ ఎస్. నర్సింగ్‌రావు పాల్గొన్నారు. వీరికి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ దాసరి ప్రసాదరావు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇంకా మన డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ జె.వి. దత్తాత్రేయులు డైరెక్టర్ (పి అండ్ పి) శ్రీ డి.ఎల్.ఆర్. ప్రసాద్, డైరెక్టర్, డి.ఎ.డబ్ల్యు శ్రీ ఎల్. శశిధర్, డైరెక్టర్ ఫైనాన్స్, శ్రీ ఇ.వి. కృష్ణారెడ్డి, డైరెక్టర్, ఇ అండ్ యం. శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు, సి.యం.ఎస్ డా॥ ముకుందరావు, సి.పి.ఆర్.ఒ శ్రీ ఎస్. చంద్రశేఖర్ తదితరులు గుర్తింపు కార్మిక సంఘం ఎ.ఐ.టి.యు.సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సీతా రామయ్య, శ్రీ వై. గట్టయ్య (వర్కింగ్ ప్రెసిడెంట్) తదితరులు పాల్గొన్నారు.



"నిమ్స్ - సింగరేణి ఆరోగ్యమిత్ర"గా నామకరణం చేయబడిన ఈ వ్యాను ఖరీదు ఇప్పటి అంచనాల ప్రకారం సుమారు 40 లక్షల వరకూ ఉండొచ్చు

నిమ్స్ ఆడిటోరియంలో జరిగిన సభా కార్యక్రమంలో డా॥ నిమ్మ సత్యన్నారాయణ (నిమ్స్ సూపరింటెండెంట్) స్వాగతం పలికారు. నిమ్స్ డైరెక్టర్ డా॥ ప్రసాదరావు మాట్లాడుతూ సింగరేణి బహుకరించిన వాహనంతో సింగరేణి పరిసర గ్రామాల్లోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో కూడా వ్యాధి నిరోధక ప్రచారాలు వైద్య పరీక్షల నిమిత్తం వినియోగిస్తామన్నారు. మంచి వాహనాన్ని బహుకరించిన సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

మన చైర్మన్ అండ్ యం.డి. శ్రీ నర్సింగ్‌రావు గారు ప్రసంగిస్తూ సింగరేణి కార్మికుల కోసం ఉద్యోగుల కోసం నిమ్స్ అందిస్తున్న సేవల్ని ప్రశంసించారు. వైద్య సేవల్ని మరింతగా విస్తృత పరచడానికి ఇంకా కృషి చేస్తామన్నారు. సమీప గ్రామాల ప్రజలకు సేవల నందించడంలో నిమ్స్‌కు పూర్తి సహకారమంది స్తామని హామీ ఇచ్చారు.



అనంతరం మనం బహుకరించిన మొబైల్ యూనిట్ కీస్‌ను డైరెక్టర్ డాక్టర్ ప్రసాదరావుకు అందజేశారు.

## నిమ్స్ - సింగరేణి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

దాదాపు 1.5 లక్షల రూపాయలతో మణుగూరు ఏరియాలో ఏర్పాటు చేయబడిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరానికి మణుగూరు మున్సిపాలిటీ, రామానుజవరం, పగిడేరు, సమితి సింగారం గ్రామ పంచాయితి పరిధిలో గల మల్లేపల్లి, కొమ్ముగూడెం, ఏగ్గిడి గూడెం, పద్మగూడెం, కొత్తకొండాపురం, రాజుపేట, బాపనకుంటా, శివలింగాపురం, శేషగిరి నగర్, పాత మణుగూరు, గుట్టమల్లారం, అన్నారం, విజయనగరం, సాంబాయిగూడెం, గొల్లకొత్తూరు, పగిడేరు, విఠల్ రావు నగర్, ఇప్పట సింగారం, సమితి సింగారం, కూనవరం, చెరువు ముందు సింగారం, కమలాపురం, అనంతారం, చినరాయిగూడెం, తదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.





మణుగూరు పి.కె. 1 ఇంక్లైన్ గని ఆవరణలో ది. 03.02.2008న ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన ఈ మెగా ఉచిత వైద్యశిబిరం సాయంత్రం 5.00 గంటల వరకు నిరాటంకంగా కొనసాగింది.

ఈ వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మణుగూరు ఏరియా సి.జి.యం. శ్రీ బి. రమేశ్ కుమార్ అధ్యక్షత వహించగా, శ్రీ జె.వి. దత్తాత్రేయులు డైరెక్టర్ (ఆపరేషన్స్, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు, ఎ.సి.యం.ఓ శ్రీ సత్యవర ప్రసాద్, ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ బి. అయోధ్య చారి మరియు శ్రీ నామ వెంకటేశ్వర్రావు, బ్రాంచి సెక్రటరీ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎ.ఐ.టి.యు.సి.) అతిథులుగా పాల్గొన్నారు. (పూర్తి వార్త ప్రక్క పేజీలో....)

# వార్త చిత్రాలు



ఇటీవల కలకత్తాలో జరిగిన ఇంటర్నేషనల్ మైనింగ్ ఎక్స్‌ప్లోరేషన్ 2008 అంతర్జాతీయ సదస్సులో మన సింగరేణి స్టాల్‌ను ప్రారంభిస్తున్న మన చైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎస్. నర్సింగ్‌రావు



ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధులతో వ్యాపార సంబంధాలపై చర్చిస్తున్న చైర్మన్ అండ్ యం.డి. మరియు మన డైరెక్టర్లు శ్రీ డి.యల్.ఆర్. ప్రసాద్ (పి అండ్ పి) శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు (ఇ అండ్ ఎం), శ్రీ శేషుకుమార్ రెడ్డి, సి.జి.యం. (సి.పి.పి.)



సింగరేణిలో తొలిసారిగా వంద టన్నుల డంబర్లను మణుగూరులో ప్రారంభించిన సందర్భంగా కార్మికులు కార్మిక నాయకులతో మన ఉన్నతాధికారులు శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్, డైరెక్టర్లు శ్రీ డి.యల్.ఆర్. ప్రసాద్ (పి అండ్ పి) శ్రీ ఐ.వి.ఎన్. ప్రసాదరావు (ఇ అండ్ ఎం) తో పాటు శ్రీ బి. రమేష్‌కుమార్, సి.జి.యం. మణుగూరు, శ్రీ సూర్యనారాయణ, సి.జి.యం. (ఓ.సి) గనులు



నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పన కోసం కొత్తగూడెంలో బెడ్‌సైడ్ నర్సింగ్ కోర్సు ప్రారంభోత్సవ సందర్భంగా ప్రసంగిస్తున్న శ్రీ ఎల్. శశిధర్ డైరెక్టర్ పా, శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్స్,, శ్రీ డి.యల్.ఆర్. ప్రసాద్, డైరెక్టర్ (పిఅండ్‌పి) శ్రీ యం. గంగిరెడ్డి, సి.జి.యం. పర్సనల్, శ్రీ ముకుందరావు, సి.ఎం.ఎస్.



నిరుద్యోగ యువతి, యువకులతకు ఉపాధి కల్పన కోసం బెల్లంపల్లిలో అపిట్కో నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తున్న శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్స్. చిత్రంలో ఇంకా శ్రీ సి.వి. రెడ్డి, జి.యం. బెల్లంపల్లి, శ్రీమతి అరుణారెడ్డి, సేవాధ్యక్షురాలు బెల్లంపల్లి



జాతీయ స్థాయి GATE-2008 పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన భూపాలపల్లి కాకతీయ ఖని అండర్ మేనేజర్ శ్రీ యం.వి.ఎన్. శ్యాంప్రసాద్‌ను అభినందిస్తున్న ఏరియా జి.యం. శ్రీరాములు. చిత్రంలో శ్రీ వసంత్‌కుమార్, ఎ.జి.యం. శ్రీ శ్రీధర్‌రెడ్డి, డి.జి.యం. పర్సనల్, శ్రీ సత్తెయ్య, ఏజెంట్ తదితరులు



పంజాబ్‌లోని లూధియానలోని జరిగిన 2వ జాతీయ స్థాయి వర్కర్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో రజత పతకం సాధించిన సింగరేణి వాలీబాల్ జట్టు సభ్యులు

Printed & Published by : Sri S. Chandra Sekhar, C.P.R.O. on behalf of Singareni Collieries Company Ltd.
Singareni Bhavan, PB No. 18, Red Hills, Hyderabad-500 004 A.P. Printed at : Sai Likhitha Printers, Khairatabad, Hyderabad